01ATP18_01ATP18.qxd 19-06-2024 PM 10:30 Page 1

అనంతపురం/శ్రీ సత్యసాయి
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త
గురువారం 20 జూన్ 2024 పేజీలు : 04

అనంతపురం జిల్లాలో ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం పర్యటన

-ఫోటో ఎగ్జిబిషన్‌ను పరిశీలించిన ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం

కార్యక్రమంలో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్, ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం అధికారులు

హాజరైన అధికారులు

అనంతపురం కలెక్టరేట్, జూన్ 19 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో బుధవారం రాష్ట్రంలో, రాయలసీమ జిల్లాల్లో కరువు పరిస్థితిపై ఏర్పాటు చేసిన ఫోటో ఎగ్జిబిషన్‌ను జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్‌తో కలిసి ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం లీడర్ (జాయింట్ సెక్రటరీ, సిఈఒ, పిఎంఎఫ్‌బివై డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్ వెల్ఫేర్, న్యూఢిల్లీ) రితేష్‌చౌహాన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్టెండిచర్ డైరెక్టర్ చిన్మయ్ పుండ్లిక్‌రావ్ గోత్మారే, హైదరాబాద్ డిటిఈ, ఆఫ్ ఆయిల్ సీడ్స్, డెవలప్‌మెంట్ డైరెక్టర్ డాక్టర్ కె.పొన్నుస్వామి, న్యూ ఢిల్లీ ఎంఎంసిఎఫ్‌సి డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఆగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్ డిప్యూటి డైరెక్టర్ సునీల్‌దూబే, డ్రింకింగ్ వాటర్, శానిటేషన్ శాఖ డిప్యూటి అడ్వైజర్ ఆశిష్‌పాండే, రూరల్ డెవలప్‌మెంట్ శాఖ అండర్ సెక్రటరీ అరవింద్‌కుమార్‌సోనీ, తదితరులు పరిశీలించారు. ఈ సందర్భంగా రాష్ట్ర రాయలసీమ జిల్లాల్లో రబీ 2023-24లో కరువు పరిస్థితిపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్, వ్యవసాయ అనుబంధరంగాలు, ఇతర శాఖల రాష్ట్ర, జిల్లాల అధికారులు వివరణత్మకంగా వివరించారు. అనంతపురం, కర్నూల్, నంద్యాల, ప్రకాశం, శ్రీసత్యసాయి, నెల్లూరు జిల్లాల పరిధిలో వ్యవసాయ, ఇతర శాఖల కింద పప్పుశనగ, జొన్న, ఉలవలు, తదితర పంటల నష్టం వివరాలు, భూగర్భ జలాలు అడుగంటడం, జిల్లాలో వర్షపాతం వివరాలు, ఉపాధి హామి కింద చేపట్టిన వాటర్ కన్జర్వేషన్ పనులు, దీర్ఘకాల యాక్టివిటీలు, హార్టికల్చర్ ప్లాంటేషన్, అర్బన్, రూరల్ వాటర్ సప్లై, తదితర వివరాలను ఫోటో ఎగ్జిబిషన్ ద్వారా ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీంకు తెలియచేశారు. కరువు పరిస్థితిపై పూర్తిస్థాయి వివరాలు ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం అధికారులు అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ డిజాస్టర్ మేనేజ్మెంట్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, ఏపిఎస్‌డిఎంఏ ఆర్. కూర్మనాథ్, ఏపిఎస్‌డిఎంఏ ఎగ్జిక్యూటీవ్ డైరెక్టర్ సి.నాగరాజు, జాయింట్ కలెక్టర్ కేతన్‌గార్గ్, గ్రౌండ్‌వాటర్ శాఖ అసిస్టెంట్ డైరెక్టర్ విశ్వేశ్వరరావు, వ్యవసాయశాఖ జాయింట్ డైరెక్టర్ జగ్గారావు, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ డిప్యూటి చీఫ్ ఇంజనీర్ బ్రహ్మాజీ, పశుసంవర్ధకశాఖ జాయింట్ డైరెక్టర్ ఈశ్వరరావు, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎహసాన్‌బాష, రూరల్ డవలప్‌మెంట్ జాయింట్ కమీషనర్ శివప్రసాద్, డిఆర్ఒ రామకృష్ణారెడ్డి, వ్యవసాయశాఖ జెడి ఉమామహేశ్వరమ్మ, పశుసంవర్ధకశాఖ జెడి సుబ్రమణ్యం, గ్రౌండ్ వాటర్ డిడి తిప్పేస్వామి, డ్వామా పిడి వేణుగోపాల్‌రెడ్డి, పబ్లిక్‌హెల్త్ ఎస్ఇ శ్రీనాథ్‌రెడ్డి, ఆర్‌డబ్ల్యుఎస్ ఎస్ఇ ఎహసాన్‌బాష, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ ఆర్‌డి పివిఎస్ఎన్ మూర్తి, అనంతపురం, కర్నూల్, నంద్యాల, ప్రకాశం, శ్రీసత్యసాయి, నెల్లూరు. జిల్లాల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

ఏం కొనేటట్ల లేదు..ఏం తినేటట్ల లేదు..!

- చుక్కలనంటుతున్న కూరగాయల ధరలు
- ఎండలతోపాటు మండుతున్న కూరగాయలు
- విలవిల్లాడిపోతున్న సామన్య, మధ్యతరగతి ప్రజలు

ఉరవకొండ, జూన్ 19 ప్రభాతవార్త

గత నెల రోజులుగా కూరగాయల ధరలు చుక్కలనంటుతుండటంతో సామాన్య, మధ్యతరగతి ప్రజలు విలవిల్లాడిపోతున్నారు. వేసవి ఎండలు ఉధృతమవుతున్న కొద్ది కూరగాయల ధరలు సైతం ఒక్కసారిగా మండిపోతున్నాయి. జిల్లాలో భూగర్భ జలాలు అడుగంటిపోయి తోటలు క్రమేనా అంతరించిపోతుండటం, కూరగాయల సాగుకు రైతులకు సరైన ప్రోత్సాహం అందకపోవడంతో ఈ పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలో 500 రూపాయలు మార్కెట్టుకు తీసుకెళ్లినా పది రకాల కూరగాయాలు కేజీ వంతున కూడా రావడం లేదని గతంలో ఎన్నడూ ఇలాంటి పరిస్థితి చూడలేదని గృహిణులు వాపోతున్నారు. ఏ కూరగాయలు చూసినా కేజీ 50 నుండి 100 రూపాయలు ధర పలుకుతోందని నాలుగైదు నెలల వరకు నిలకడగానే ఉన్న కూరగాయల ధరలు అమాంతం పెరిగిపోయాయని అంటున్నారు. తాము పండించిన పంటకు మార్కెటింగ్ చేసుకునే అవకాశంలేక బోర్లు, బావుల క్రింద కూరగాయల పంటలను సాగుచేస్తున్న రైతులు వాటికి బదులు వాణిజ్య పంటల సాగుపైనే ఆసక్తి కనబరుచడమే ధరల పెరుగుదలకు కారణమని తెలుస్తోంది. కూరగాయల పంటలు సాగుచేసే రైతులకు సరైనా ప్రోత్సాహం, మార్కెటింగ్ సౌకర్యం లేకపోవడంతో పచ్చి సరుకులను మార్కెట్టుకు తరలించి మధ్యవర్తులకు నష్టాలకే విక్రయించాల్సి వస్తోందని పలువురు రైతులు వాపోతున్నారు. దీన్ని బట్టి చూస్తే పంట పండించే రైతు, వాటిని కొనగోలు చేసుకునే వినియోగదారుడు నష్టపోతుండగా మధ్యవర్తులు మాత్రమే బాగుపడుతున్నారని స్పష్టమౌతోంది. కొత్త ప్రభుత్వం కూరగాయాల రైతులకు మరింత ప్రోత్సాహం అందించి వారు పండించిన పంటలకు మారె ్కటింగ్ సౌకర్యం కల్పించి మార్కెట్లలో దళారులను నియంత్రించగలిగితే అటు రైతుతోపాటు ఇటు వినియోగదారుడికీ ఊరట లభించి ధరలు అదుపులోనే ఉంటాయన్నది సుస్పష్టం.

కూరగాయల ధరల వివరాలు:

కూరగాయలు	కిలో ధర (రూపాయల్లో)
1. పచ్చి మిర్చి	80
2. టమోటా	100
3. ఉల్లిగడ్డలు	50
4. ఉర్లగడ్డలు	50
5. క్యారెట్	50
6. ముల్లంగి	80
7. బెండకాయలు	50
8. క్యాబేజ్	40
9. బీట్రూట్	40
10. వంకాయలు	40

శాసన సభలో అర్థవంతమైన చర్చలు జరగాలి

-రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్

-శాసన సభలో శాసనసభ వ్యవహారాల బాధ్యతలు స్వీకరణ, దివంగత ఎన్టీఆర్‌కు నివాళి

-శాసన సభ ఏర్పాట్లకు సంబంధించిన ఫైల్‌పై తొలి సంతకం చేసిన మంత్రి పయ్యావుల కేశవ్

ఎన్టీఆర్ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

శాసన సభ కార్యాలయంలో బాధ్యతలు స్వీకరిస్తున్న మంత్రి పయ్యావుల కేశవ్

ఉరవకొండ, జూన్ 19 ప్రభాతవార్త

రానున్న శాసన సభ సమావేశాల్లో రాష్ట్రాభివృద్ధికి, ప్రజా సంక్షేమానికి సంబంధించి అర్థవంతమైన చర్చలు జరుగాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్ అన్నారు. బుధవారం టీడీఎల్పీ కార్యాలయంలో దివంగత ముఖ్యమంత్రి ఎన్టీ రామారావు చిత్రపటానికి నివాళులర్పించిన అనంతరం శాసనసభ కార్యాలయంలో శాసన సభ వ్యవహారాల బాధ్యతలను స్వీకరించి శాసన సభ ఏర్పాట్లకు చెందిన ఫైల్స్‌పై తొలి సంతకాలు చేసిన సందర్భంగా మంత్రి పయ్యావుల కేశవ్ మాట్లాడారు. రాష్ట్ర ప్రజలకు జవాబుదారీ తనంతో కూడిన పారదర్శకమైన పాలన రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు సారథ్యంలో అందించేందుకు కృషి చేస్తానన్నారు. ఈ సందర్భంగా శాసన సభ కార్యదర్శి పి.పి.కె.రామాచార్యులు, సంయుక్త కార్యదర్శి విజయరాజు, ఉప కార్యదర్శి కె.రాజకుమార్, పీఏవో కె.పద్మజ, స్టేట్ ఆడిట్ అధికారులు తదితరులు మంత్రి పయ్యావుల కేశవ్‌కు శుభాకాంక్షలు తెలియజేశారు.

బాధ్యతలు స్వీకరించిన మంత్రికు శుభాకాంక్షలు తెలియజేస్తున్న అధికారులు

మంత్రికి అభినందనల వెల్లువ

మంత్రికి పుష్పగుచ్ఛం అందచేస్తున్న రామకృష్ణ, హరి

శుభాకాంక్షలు తెలుపుతున్న నారాయణస్వామి

హిందూపురం, జూన్ 19 ప్రభాతవార్త

రాష్ట్ర బిసి సంక్షేమ, హ్యాండ్లూమ్ అండ్ టెక్స్‌టైల్స్ శాఖామంత్రి సవితమ్మతో హిందూపురంలోని శ్రీసూగూరు ఆంజనేయస్వామి దేవాలయం ట్రస్ట్ మాజీ చైర్మన్ జి.రామకృష్ణప్ప, మున్సిపల్‌మాజీచైర్మన్ హరినాథ్‌లు మర్యాదపూర్వకంగా భేటీ అయ్యారు. విజయవాడలో మంత్రి నివాసంలో ఈ మేరకు వారు కలిసి శుభాకాంక్షలు తెలుపుతూ పుష్పగుచ్ఛం అందచేశారు. పెనుకొండ ఎమ్మెల్యే అభ్యర్థిగా ఎన్నికల ప్రచారంలో సవితమ్మ గెలుపు కోసం రామకృష్ణప్ప విస్తృతంగా ప్రచారం చేసిన క్రమంలో ప్రత్యేకంగా విజయవాడకు వెళ్లి అభినందనలు తెలపడం విశేషం, కాగా మేలాపురం శ్రీఆంజనేయస్వామి దేవాలయం చైర్మన్ ఈడిగ నారాయణస్వామి కూడా మంత్రిని కలిసి శుభాభివందనాలు తెలిపారు. ఎన్నో ఒడిదుడుకులు ఎదుర్కొని పెనుకొండలో ఘన విజయం సాధించి మంత్రిగా బాధ్యతలు చేపట్టడం హర్షనీయమన్నారు.

జె.సిపైనే కళంకమా ?

- నేనేం తప్పు చేశానని నా బస్సులను ఆపారు
- అధికారుల ప్రవర్తనపై మండిపడిన జె.సి ప్రభాకర్‌రెడ్డి

తాడిపత్రిఅర్బన్, జూన్ 19 ప్రభాతవార్త

తాడిపత్రి మున్సిపల్‌చైర్మన్ జె.సి ప్రభాకర్‌రెడ్డి అనంతపురంలోని తన నివాసంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో కొంతమంది అధికారులపై మండిపడ్డారు. ఈ సందర్భంగా జె.సి మాట్లాడుతూ ఏం తప్పు చేశామని మా బస్సులను ఆపారని ఎవరైతే అధికారులు మా బస్సులను ఆపారో వారు తగిన మూల్యం చల్లించుకోవాలని, నా బాధ ప్రజలకు తెలపాలన్న ఉద్దేశ్యంతోనే మీడియా ముఖంగా అధికారులను హెచ్చరించారు. తనను ఎంత ఇబ్బంది పెట్టారో వైసిపి ప్రభుత్వంలో ఆ ఆవేదన నాకు మాత్రమే తెలుసని ప్రజల వద్ద నేను దోషిని కాకపోయినా నన్ను నా కుటుంబాన్ని ముద్దాయిలుగా నిలబెట్టారని మీడియా ముఖంగా ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. సమాజంలో మంచి వారిని చెడు చేసే ప్రభుత్వాలు వద్దని మంచిని మంచి చెడును చెడుగా చూపించే ప్రభుత్వం కావాలని జె.సి పేర్కొన్నారు. నాకున్న వ్యక్తిత్వం బట్టి నా ప్రజలు నాతోనే వున్నారని, ఎవరికి అన్యాయం జరిగినా ముందుంటానని నాకు జరిగిన అన్యాయం ప్రజలకు జరగకూడదని నా ప్రజలే నా బాలమన్నారు. వ్యక్తిగత కారణాలను ఉద్దేశ్యంగా పెట్టుకుని నాపై కక్ష సాధింపు చర్యలకు గత ప్రభుత్వం పాల్పడిందని, నేను ఉన్నంత వరకు ఈ తాడిపత్రి నాదేనని నన్ను నమ్మిన ప్రజలకు న్యాయం చేసే వరకు తాడిపత్రి ప్రజలకు రుణపడి వుంటానని ఇక నుండి రుణపడి వుంటానని మీడియా ముఖంగా ఆయన తెలియచేశారు.


విలేకరుల సమావేశంలో మాట్లాడుతున్న జె.సి ప్రభాకర్‌రెడ్డి

జిల్లాలోని 14 మండలాల కరువు పరిస్థితిని కేంద్ర బృందానికి వివరించాం

ప్రెస్‌మీట్‌లో జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

ప్రెస్‌మీట్‌లో మాట్లాడుతున్న జిల్లా కలెక్టర్ వినోద్‌కుమార్

అనంతపురం కలెక్టరేట్, జూన్ 19 ప్రభాతవార్త

అనంతపురం కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవనంలో బుధవారం ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో రబీ 2023-24లో కరువు పరిస్థితిపై నిర్వహించిన సమీక్ష సమావేశంపై జిల్లా కలెక్టర్ డాక్టర్ వినోద్‌కుమార్ బుధవారం పత్రికా విలేకరుల సమావేశంలో తెలియచేశారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మట్లా డుతూ కేంద్రం నుండి ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం రబీ 2023-24 ఆర్థిక సంవత్సరంలో వచ్చిన పంట నష్టాలు, పశువుల గడ్డి, తాగునీటి ఇబ్బందులు, కరువు పరిస్థితులకు సంబంధించి వివరాలు పరిశీలించడానికి కేంద్ర బృందం వచ్చిందని తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 6 జిల్లాలను గుర్తించడం జరిగిందన్నారు. ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం మూడు బృందాలుగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి వచ్చారని, అనంతపురం, శ్రీసత్యసాయి జిల్లాలో మొదటి బృందం పర్యటిస్తుందని, కర్నూల్, నంద్యాల జిల్లాల్లో రెండవ బృందం పర్యటిస్తుందని, నెల్లూరు జిల్లా, ప్రకాశం జిల్లాలో మూడవ బృందం పర్యటిస్తుందని తెలిపారు. ఏపి డిజాస్టర్ మేనేజ్మెంట్ అథారిటీ ఎండి కూర్మనాథ్ ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం తరుపున వచ్చి రాష్ట్రంలో వున్న రబీ కరువు పరిస్థితి గురించి క్షుణ్ణంగా కేంద్ర బృందానికి వివరించడం జరిగిందని తెలిపారు. అనంతపురం జిల్లాలోని 14 మండలాల కరువు పరిస్థితిని బృందానికి వివరించడం జరిగిందని తెలిపారు. కేంద్ర బృందం శ్రీసత్యసాయి జిల్లాకు బయలుదేరిందని, ఈ నెల 20వతేదీన అనంత పురం జిల్లాలో ఉన్నటువంటి ఉరవకొండ, విడపనకల్లు, వజ్రకరూరు మండలాల్లో పర్యటన చేయడం జరుగుతుం దని తెలిపారు. అనంతపురం ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ కూడా వచ్చి మంచినీటి ఇబ్బందుల గురించి కేంద్ర బృందానికి తెలియచేశారన్నారు. క్షేత్రస్థాయిలో రేపు, ఎల్లుండి గ్రామాల్లో పర్యటించి అక్కడ రైతులను కలిసి ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం చర్చించడం జరుగుతుందన్నారు. కరువు పరిస్థితిని వారు కళ్లారా చూసి నివేదికను గవర్నమెంట్ ఆఫ్ ఇండియాకు పంపడం జరుగుతుందన్నారు. ఎన్ఆర్ఈజిఎస్ కాకుండా 56 కోట్ల ఆర్థిక సహాయం అడిగామన్నారు. ఈ రోజు, రేపు క్షేత్రస్థాయిలో వెళ్లినప్పుడు అక్కడ మండల అధికారులతో, గ్రామస్థాయి అధికారులతో మాట్లాడడం జరుగుతుందని, ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం బృందం రెండు రోజుల పర్యటన ముగిసిన అనంతరం విజయవాడకు వెళ్లి చీఫ్ సెక్రటరీని కలవడం జరుగుతుందని వారు క్షేత్రస్థాయిలో పరిశీలించిన వివరాలను తెలియచేయడం జరుగుతుం దన్నారు. ఇంటర్ మినిస్ట్రీయల్ సెంట్రల్ టీం పర్యటించి, పరిశీలించి తయారు చేసిన నివేదికను కేంద్ర ప్రభుత్వానికి అందచేస్తారని కలెక్టర్ తెలియచేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ సిఇఒ వైఖోమ్‌నిదియాదేవి పాల్గొన్నారు.

నీరు ఇస్తామని.. ప్రాజెక్టు గేట్లు విరగొట్టారు

ప్రాజెక్టును పరిశీలిస్తున్న రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత

- ఇది తోపుదుర్తి ప్రకాష్‌రెడ్డి పరిజ్ఞానం.. పనితనం
- ప్రాజెక్టు గేట్ల మరమ్మత్తులకు వెంటనే అంచనా తయారు చేయండి
- అధికారులకు ఎమ్మెల్యే పరిటాల సునీత ఆదేశం
- తన హామీల్లో కీలకమైన పేరూరు ప్రాజెక్టును పరిశీలించిన సునీత

అనంతపురం, జూన్ 19 ప్రభాతవార్త బ్యూరో

లక్ష ఎకరాలకు నీరు ఇస్తామని, కనీ పరిజ్ఞానం లేకుండా పేరరు ప్రాజెక్టు గేట్లు విరగొట్టారని మాజీ ఎమ్మెల్యే ప్రకాష్‌రెడ్డిపై మాజీ మంత్రి, రాప్తాడు ఎమ్మెల్యే పరిటాల సునీత విరుచుకుపడ్డారు. తన ఎ న్నికల హామీల్లో కీలకమైన పేరూరు ప్రాజెక్టును ఆమె బుధవారం పరిశీలించారు. రామగిరి మండలంలో ఉన్న అప్పర్ పెన్నార్ ప్రాజెక్ ్ట (పేరూరు ప్రాజెక్టు)ను సంబంధిత శాఖ అధికారులతో కలసి పరిశీలించారు. జీడిపల్లి రిజర్వాయర్ నుంచి పేరూరు ప్రాజెక్టు వరకు నిరిర్మంచే పరిటాల రవీంద్ర సాగునీటి కాలువతోపాటు పుట్టకనుమ, సోమరవాండ్లపల్లి రిజర్వాయర్ల నిర్మాణం కోసం ఏర్పాటు చేసిన శిలాఫలకాలను ఆమె సందర్శించారు. అప్పట్లో 805 కోట్ల నిధులతో అప్పటి ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు చేతులు మీదుగా ఈ శిలాఫలకాలు ఆవిష్కరించబడ్డాయి. అనంతరం విరిగిన ప్రాజెక్టు గేట్లను కూడా పరిశీలించి, ఏం చేయాలన్నది చర్చించారు. వెంటనే గేట్లు మరమ్మత్తులకు అంచనాలు తయారు చేయాలని సునీత ఆదేశించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. గత ప్రభుత్వ హయాంలో వర్షపు నీటితో ప్రాజెక్టు నిండితే అత్యుత్సాహంతో ప్రాజెక్టు గేట్లు ఎత్తే క్రమంలో 5, 8వ గేట్లను ప్రకాష్‌రెడ్డి విరగొట్టారన్నారు. ప్రాజెక్టు 5, 8వ గేట్స్ పూర్తిగా పాడయ్యాయని, 6వ గేట్ చైన్ లింక్స్ పాడయ్యాయన్నారు. మొత్తం ప్రాజెక్టు 8 గేట్లు ఫంక్షనింగ్ సరిగా లేదని, లిగ్మెంట్స్, మోటార్స్, స్టార్టర్ బాక్సులు, వైరింగ్ మరమ్మత్తులు చేయించాల్సిన అవసరం ఉందని అధికారులు తెలిపారన్నారు. మరమ్మత్తుల కోసం 1.26 కోట్లతో అంచనా వేసి అనుమతుల కోసం ప్రభుత్వానికి పంపుతున్నట్లు చెప్పారు. ఇప్పటికే సంబంధిత శాఖ ఎస్ఈ, సీఈలు విజయవాడ మీటింగ్ వెళ్తున్న సందర్భంగా ఈ గేట్స్ సమస్యను ఉన్నత స్థాయికి తీసుకెళ్లి నిధులు విడుదల చేయించాలని సూచించారు. గేట్స్ మరమ్మత్తు చేయకపోతే వర్షపు నీరు నిలువ చేయడానికి అవకాశం లేదన్నారు. ఎక్కువ నీరు వస్తే బయటకు పంపడానికి అవకాశం ఉండదని, ప్రాజెక్టు దెబ్బతింటుందన్నారు. గత టిడిపి ప్రభుత్వం హయాంలో 22 కోట్ల జైకా నిధులు మంజూరు చేయగా, ఆ నిధులతో గత పాలకులకు అభివృద్ధి చేయడం చేతకాలేదని విమర్శించారు. త్వరలోనే ప్రాజెక్టు నీరందించే పనులు ప్రారంభమవుతాయన్నారు.

కేంద్ర బృందానికి పుష్పగుచ్ఛం అందజేస్తున్న ఎమ్మెల్యే

జిల్లా రైతాంగాన్ని ఆదుకోండి

- కేంద్ర బృందానికి, ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ వినతి

అనంతపురం అర్బన్, జూన్ 19 ప్రభాతవార్త

రబీలో పంట నష్టపోయిన ప్రతి రైతును ఆదుకోవాలని అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి కేంద్ర బృందానికి విజ్ఞప్తి చేశారు. కేంద్ర బృందం జిల్లా పర్యటనలో భాగంగా అనంతపురం కలెక్టరేట్‌కు వచ్చారు. కలెక్టరేట్‌లోని రెవెన్యూ భవన్‌లో ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం లీడర్ రితేష్ చౌహాన్‌తోపాటు ఇతర అధికారులను ఎమ్మెల్యే మర్యాద పూర్వకంగా కలిశారు. కలెక్టర్‌తో కలిసి జిల్లాలో జరిగిన పంట నష్టం గురించి ఆయన వివరించారు. గత ఏడాది ఖరీఫ్‌లో రైతులు తీవ్రంగా పంట నష్టపోయారని, ఆ తర్వాత రబీలో కూడా భూ గర్భ జలాలు అడుగంటి పోయి తీవ్రంగా నష్టపోయారన్నారు. ఉమ్మడి అనంతలో ఈ నష్టం ఎక్కువగా ఉందన్నారు. అన్ని అంశాలు పరిశీలించి తగిన పరిహారం వెంటనే మంజూరు చేయాలన్నారు. మీరిచ్చే సాయం ప్రస్తుతం రైతులకు ఎంతగానో ఉపయోగపడుతుందని దగ్గుపాటి పేర్కొన్నారు.

లేపాక్షిలో జనసేన నాయకులు సంబరాలు

లేపాక్షి, జూన్ 19 ప్రభాతవార్త:

ఎన్‌డిఎ కూటమి అభ్యర్థి కొణిదల పవన్‌కళ్యాణ్ డిప్యూటి ముఖ్యమంత్రితో పాటు రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి, అటవీశాఖలమంత్రిగా బుధవారం పదవీబాధ్యతలు చేపట్టారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకుని మండల కేంద్రమైన లేపాక్షిలో మండల కన్వీనర్ బాలాజీ, మండల నాయకులు లోకేష్‌ల ఆధ్వర్యంలో ఆకుల ఉమేష్ సూచనల మేరకు జనసేన, తెలుగుదేశం నాయకులు సంబరాలు నిర్వహించారు. ఈ సందర్భంగా స్థానిక అంబేద్కర్, ఎన్‌టిఆర్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఎన్‌టిఆర్ విగ్రహం ఆవరణలోబాణసంచా పేల్చి కేక్ కట్ చేసి మిఠాయిలు పంచుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పవన్‌కళ్యాణ్ రాష్ట్ర అభివృద్ధిలో ప్రముఖపాత్ర పోషిస్తారన్నారు. తెలుగుదేశం పార్టీ రాష్ట్రాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేయడం జరుగుతుందన్నారు. ముఖ్యమంత్రిగా వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆంధ్ర రాష్ట్రానికి చేసింది ఏమి లేదని వారు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు మల్లికార్జున, చిలమత్తూరు మండల ఉపాధ్యక్షులు అంజి, సురేష్, మనోజ్, మైదుగోళం శివ, రవి, గోపి నరేష్, తెలుగుదేశం నాయకులు కొండూరు ప్రభాకర్‌రెడ్డి, శ్రీనివాసులు, మూర్తి, జనసేన, తెలుగుదేశం నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేస్తున్న జనసేన నాయకులు

కేక్ కట్ చేస్తున్న జనసేన నాయకులు

సంఘాల బలోపేతానికి కృషి చేయండి

-ఏరియా కో ఆర్డినేటర్ నాగరాజ్

అమరాపురం, జూన్ 19 ప్రభాతవార్త:

సమావేశమైన దృశ్యం

మండల కేంద్రంలోని వెలుగు కార్యాలయంలో మహిళా సంఘాల మండల స్థాయి సిబ్బందితో మడకశిర ఏరియా కో ఆర్డినేటర్ నాగరాజ్ ప్రత్యేక సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఏపిఎం తిప్పన్న మండల సమాఖ్య సభ్యులతో పాటు సిసిలు పాల్గొన్నారు. మహిళా సంఘాలకు బ్యాంకుల ద్వారా, ప్రభుత్వం అందిస్తున్న రుణాలను సక్రమంగా సభ్యులు చెల్లించే విధంగా కృషి చేయాలని ఆయన కోరారు. సిపిలతో పాటు మండల సమైక్య సభ్యులు పాల్గొన్నారు.

పాఠశాలను ఆకస్మిక తనిఖీ చేసిన డిప్యూటి డిఇఒ

అమరాపురం, జూన్ 19 ప్రభాతవార్త :

మండల కేంద్రంలో వున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలను పెనుకొండ డిప్యూటి డిఇఒ రంగస్వామి బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఉన్నత పాఠశాలలోని పలు రికార్డులను పరిశీలించారు. అదేవిధంగా విద్యార్థుల హాజరుతో పాటు ప్రభుత్వం అందిస్తున్న పాఠ్యపుస్తకాలు, వివిధ విద్య సామాగ్రిని విద్యార్థులకు సక్రమంగా అందించాలని పాఠశాల ప్రధానోపాధ్యాయుడు రఘుకు సూచించారు. ఉపాధ్యాయులు సక్రమంగా పాఠశాలకు హాజరై విద్యాబోధన విద్యార్థులకు చేయాలని సూచించారు. ప్రస్తుత విద్యాసంవత్సరం ప్రారంభమైన దృష్ట్యా కొత్తగా విద్యార్థులు పాఠశాలకు ఎంత మంది చేరారు అనే దానిపై కూడా ఆరా తీశారు.

ప్రజలకు ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వావమి

మడకశిర టౌన్, జూన్ 19 ప్రభాతవార్త:

గత ప్రభుత్వంలో ఐదు సంవత్సరాల నుంచి మడకశిర నియోజకవర్గ ప్రజలు మాజీ ప్రజా ప్రతనిధులకు ఎన్ని అర్జీలు ఇచ్చినా విద్యుత్‌శాఖ మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి దృష్టికి తీసుకెళ్లినా పట్టణంలోని రెండు చోట్ల విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను మార్చలేకపోయారు. తెలుగుదేశం పార్టీ గెలుపొందిన అధికారంలోకి కేవలం పది రోజులలోపే ఎమ్మెల్యే ఎంఎస్.రాజు ప్రమాణ స్వీకారం కాకముందే నిన్నటిరోజు మంగళవారం పలు చోట్ల సుడిగాలి పర్యటన చేసి ప్రధాన సమస్యలుగా ఉన్న ప్రధాన రహదారిపై రెండు విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్లను వెంటనే తొలగించి రోడ్డు పక్కన పెట్టండి అని విద్యుత్‌శాఖ అధికారులకు ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి సూచించారు. బుధవారం విద్యుత్ కాంట్రాక్టర్ లోకేష్‌రెడ్డి, విద్యుత్‌శాఖ అధికారులు వెంటనే రాజీవ్ గాంధీ సర్కిల్‌లో ఉన్నటువంటి ట్రాన్స్‌ఫార్మర్లు రోడ్డు పక్కన పెట్టే విధంగా పనులు జేసిపి ద్వారా చేపడుతున్నారు. మాట ఇచ్చాడు అంటే ఫ్యూచర్ తప్పకుండా పాటిస్తాడు అనే విధంగా ఎమ్మెల్యే ఎంఎస్.రాజు పరిపాలన కొనసాగుతుంది అనడానికి ఇదొక నిదర్శనంగా ఉంది అనడానికి ఇచ్చిన మాటను నిలబెట్టుకున్న ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామిలకు ప్రజలు కృతజ్ఞతలు తెలిపారు.

ట్రాన్స్‌ఫార్మర్ మార్చడానికి విద్యుత్ స్తంభాలను నాటుతున్న విద్యుత్‌శాఖ అధికారులు

స్పందించిన స్థానిక ఎమ్మెల్యే అమిలినేని సురేంద్రబాబు

కళ్యాణదుర్గం టౌన్, జూన్ 19 ప్రభాతవార్త:

రైతుకు సేద్యం అయ్యే ఖర్చులు ఇచ్చి పిల్లలు చదువుకునేందుకు వెళ్లేలా చూడాలని స్థానిక నాయకులకు ఆదేశించారు. తల్లిదండ్రులు విద్యార్థులను చదువకునేందుకు ప్రోత్సహించాలని కోరారు. ఆయన విలువైన సమయంలో కూడా నియోజకవర్గం సమస్యలపై సోషల్ మీడియా ద్వారా చూసి స్పందించిన ఎమ్మెల్యే బాధ్యతను నియోజకవర్గ ప్రజలు అభినందిస్తున్నారు.

హాస్టల్ ప్రవేశాలకు దరఖాస్తు చేసుకోండి

కంబదూరు, జూన్ 19 ప్రభాతవార్త:

కంబదూరు మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ పాఠశాల సమీపంలో ఉన్న సాంఘీక సంక్షేమ బాలుర వసతి గృహంలో 6 నుంచి 9వ తరగతి వరకు చదివే విద్యార్థులకు ఎప్పటిలాగానే ప్రభుత్వ వసతి సౌకర్యాన్ని కల్పించినట్లు హాటల్ వార్డెన్ నాగరాజు బుధవారం ఒక ప్రకటనలో తెలిపారు. స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో చదువుతున్న ఎస్సీ, ఎస్టీ, బిసి వర్గాలకు చెందిన విద్యార్థులకు ఈ వసతి గృహంలోప్రవేశాలు కల్పిస్తామని ఆసక్తి ఉన్న విద్యార్థులు ఈ నెలాఖరులోపల దరఖాస్తు చేసుకోవాలని సూచించారు.

డంపింగ్ యార్డును పరిశీలించిన మున్సిపల్ కౌన్సిలర్ నరసింహరాజు

- సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, నాయకుడు అక్కంపల్లి బాబు

మడకశిర టౌన్, జూన్ 19 ప్రభాతవార్త:

డంపింగ్ యార్డులో జెసిపి ద్వారా పనులు చేయిస్తున్న కౌన్సిలర్ రాజా, సత్యసాయి జిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, అక్కంపల్లి బాబు

మడకశిర నియోజకవర్గం ఎమ్మెల్యే ఎంఎస్.రాజు, మాజీ ఎమ్మెల్సీ గుండుమల తిప్పేస్వామి ఆదేశాల మేరకు డంపింగ్ యార్డులో సమ స్యలు పరిష్కరించేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు మున్సిపల్ కౌన్సిలర్ నరసింహారాజు, సత్యసా యిజిల్లా మైనార్టీ అధ్యక్షులు భక్తర్, నాయకుడు అక్కంపల్లి బాబులు అన్నారు. బుధవారం పట్టణ సమీపంలోని డంపింగ్ యార్డును పరిశీలించారు. అక్కడ పేరుకు పోయిన చెత్త గుట్టలను, జెసిబి ద్వారా పరిశుభ్రం చేయించారు. ప్రజలు డంపింగ్‌యార్డు ను ంచి ఇబ్బందులు పడకుండా తీసుకోవాల్సిన అన్ని చర్యలు చేపట్టాలని సూచించారు. డంపింగ్‌యార్డులో పచ్చదనం పెంపొందించేలా పెద్ద ఎత్తున మొక్కలు నాటడానికి ప్రయత్నిస్తామని వారు తెలిపారు. డంపింగ్‌యార్డును తొందరలోనే ప్రక్షాళన చేస్తామని వెల్లడించారు. వారు పరిశీలనతో సమస్య పరిష్కారం అవుతుందని స్థానికులు ఆశాభావం వ్యక్తం చేస్తున్నారు.

జులై 6న పావగడకు తుంగభద్ర తాగునీటిని ముఖ్యమంత్రి చేతులు మీదుగా ప్రారంభం

పావగడ, జూన్ 19 ప్రభాతవార్త:

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్

పావగడ తాలూకాకు జులై 6న రాష్ట్ర ముక్యమంత్రి సిద్దరామయ్య చేతులు మీదుగా తుంగభద్ర తాగునీటిని విడుదల చేయనున్నట్లు స్థానిక ఎమ్మెల్యే హెచ్‌వి.వెంకటేష్ తెలిపారు. బుధవారం తాలూకాలోని తిరుమణి గ్రామంలో సోలార్ సియస్ఆర్ నిధుల నుంచి 76.6 లక్షల రూపాయల ఖర్చుతో నూతన పంచాయితీ భవన నిర్మాణానికి 29.5 లక్షల రూపాయల ఖర్చుతో పశువుల ఆసుపత్రి నిర్మాణానికి భూమి పూజ నిర్వహజంచారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సోలార్ సియస్ఆర్ నిధులతో తిరుమణి అభివృద్ధి చెందుతుందన్నారు. 7 నుంచి 8 కోట్ల రూపాయల ఖర్చుతో తిరుమణిలో సిసి రోడ్డులు వేసినట్లు తెలిపారు. ఇంకా 2 కోట్ల రూపాయల ఖర్చుతో డ్రైనేజీలు, చిన్నచిన్న వీధజలో కూడా సిసి రోడ్డు నిర్మాణాలు చేపడతామని తెలిపారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీలను పూర్తిగా నెరవేరుస్తానని హామీ ఇచ్చారు. తాలూకా అభివృద్ధికి కృషి చేస్తానని తెలిపారు. పావగడకు బైపాస్‌రోడ్డు, నూతన తహశీల్దారు కార్యాలయం, డిప్లొమో కళాశాలను మంజూరు చేయాలని ముఖ్యమంత్రి సిద్దరామయ్యను కోరినట్లు తెలిపారు. జులై 6న పావగడకు ముఖ్యమంత్రి వస్తున్నారని ఆ రోజు ప్రకటిస్తారన్న ఆశాభావాన్ని వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో తహశీల్దారు వరదరాజు, ఈవో జానకిరామ్, తిరుమణి గ్రామ పంచాయితీ అధ్యక్షులు లోకేష్ చౌదరి, పిడిఓ సుదర్శన్, టిపియస్ మాజీ అధ్యక్షులు లక్ష్మినారాయణప్ప, బత్తినేని నాగేంద్రరావు(నాని), జయరాం, మురళీ, ఎవి అశోక్, బాబు, పావగడ మున్సిపల్ కౌన్సిలర్లు, రాజేష్, టెంకాయల రవి తదితరులు పాల్గొన్నారు.

జులై 1న హైదరాబాదులో గిరిజన సమ్మేళనం

-కైలాస్ నాయక్ రాష్ట్ర ఎల్‌హెచ్‌పిఎస్ రాష్ట్ర అధ్యక్షులు

పుట్టపర్తి రూరల్ 1 ప్రభాతవార్త:

సమావేశంలో పిలుపునిస్తున్న లంబాడి నాయకులు.

లండాడి హక్కుల పోరాట సమితి ఆవిర్భావ దనోత్సవం సందర్భంగా హైదరాబాదులో జూన్ 1న పెద్ద ఎత్తున

సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు ఆ సమితి రాష్ట్ర అధ్యక్షుడు ఆర్ కైలాస్‌నాయక్ తెలిపారు.బుధవారం ప్రశాంతిగ్రామంలో ఆ సమితి కార్యాలయంలో రాష్ట్ర ఉపాధ్యక్షుడు రవినాయక్ జిల్లా కార్యవర్గ సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎల్‌హెచ్‌పిఎస్ ఏర్పడి 27 పూర్తి అవుతున్న సందర్భంగా జాతీయ గొర్ బంజారా సమ్మేళనం హైదరాబాదులో నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఉమ్మడి ఏపిలో లండాడి హక్కుల కోసం ఎన్నో ఉద్యమాలు చేశామన్నారు.జనాభ ప్రాతిపదికన రాజకీయప్రాధాన్యతతో పాటు గిరిజనుల కోసం రావాల్సిన,గిరిజనులకు చెందాల్సిన డిమాండ్‌తో ఈ సమ్మేళనం నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు.మా తాండాలో మారాజ్యం ఎంత మంది ఉన్నమె అంతవాటా నినాదంతో ఉమ్మడి ఆంధ్రప్రశేష్ హైదరాబాదులో నిర్వహించనున్నారు.ఈ సమ్మేళనానికి పెద్దఎత్తున గిరిజనులు తరలిరావాలని పిలుపునిచ్చారు.ఈ సమావేశంలో రాష్ట్ర కార్యదర్శి నాగరాజునాయక్,జిల్లా అధ్యక్షుడు విజయ్‌కుమార్ నాయక్, నాయక్‌లు శంకర్‌నాయక్,శివశంకర్‌నాయక్,రంగనాథ్‌నాయక్,గోపేనాయక్,శ్రీనివాస్,విశ్వనాథ్‌నాయక్,తదితరులు పాల్గొన్నారు.

పార్టీ శ్రేణుల మధ్య బిజెపి నాయకుడు జన్మదిన వేడుకలు

ధర్మవరం రూరల్, జూన్ 19 ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ కార్యాలయంలో నాయకులు రాజారెడ్డి జన్మదిన వేడుకలు పార్టీ శ్రేణులు, శ్రేయోభిలాషులు, నాయకులు, కార్యకర్తలు, బంధుమిత్రుల మధ్య కేకు కోసి ఘనంగా నిర్వహించారు. ఆయన గత కొన్ని సంవత్సరాలుగా ఎంతో మంది పేదలను, విద్యార్థులను పలు రకాలుగా ఆదుకొని, పట్టణంలోని మంచి గుర్తింపు పొందడం జరిగిందని బిజెపిలో తనదైన శైలిలో చురుకైన పాత్ర వహిస్తూ, ఎన్డీఏ కూటమి అభ్యర్థి సత్యకుమార్ యాదవ్ ఎన్నికల ప్రచారంలో పాల్గొని మరింతగా పేరు తెచ్చుకున్నారని ఆ పార్టీ నాయకులు తెలిపారు. బిజెపి నాయకులు తన ఇంటి వద్దకు వచ్చి ప్రత్యేక శుభాకాంక్షలు కూడా తెలియజేయడం ఎంతో సంతోషకరమన్నారు. డోలా రాజారెడ్డి మాట్లాడుతూ.,. సత్యకుమార్ యాదవ్ వల్ల ధర్మవరం నియోజకవర్గం చక్కటి అభివృద్ధిని సాధిస్తుందని తెలిపారు. మున్ముందు కూడా నా సేవా కార్యక్రమాలను యథావిధంగా నిర్వర్తిస్తానని తెలిపారు. పేద విద్యార్థులకు చదువు అడ్డంకి కాకూడదన్న ఉద్దేశ్యంతోనే ఇప్పటి వరకు పేద విద్యార్థులకు ఆర్థిక సాయాన్ని అందించడం నాకెంతో సంతోషాన్ని ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయ నాయకుడు అంబటి సతీష్, సాకే ఓబులేసు, జింక చంద్రశేఖర్, పుల్లయ్య మల్లికార్జున, పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

అక్రమ అడ్మిషన్లు జరుపుతున్నామనడం వాస్తవంకాదు

-జ్యోతి ఇంగ్లీష్ మీడియం స్కూల్ ఛైర్మెన్ జి.కిరణ్‌కుమార్

ఉరవకొండ, జూన్ 19 ప్రభాతవార్త:

జి.కిరణ్‌కుమార్

ఎడిసన్ స్కూల్ పేరుతో జ్యోతి స్కూల్ యాజమాన్యం అక్రమ అడ్మిషన్లు నిర్వహి స్తున్నారని ఎడిసన్ స్కూల్ ఛైర్మెన్ ఆర్.కోదండరాముడు చేసిన ఆరోపణల్లో వాస్తవం లేదని జ్యోతి స్కూల్ ఛైర్మెన్ జి.కిరణ్‌కుమార్ అన్నారు. బుధవారం ఆయన విలేఖరులతో మాట్లాడుతూ జ్యోతి స్కూల్‌ను ఎడిసన్ స్కూల్‌ను కలిపి ఒకేచోట నడుపుతున్నామనడం అవాస్తవమని ఈ విషయాన్ని ఫిబ్రవరి 1వ తేదీన డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్ వచ్చి అన్నింటినీ పరిశీలించి నిర్ధారించడం కూడా జరిగిందన్నారు. తాను 2022 ఫిబ్రవరి 4వ తేదీన ఎడిసన్ స్కూల్‌ను ఆర్.కోదండరాముడు వద్ద లీజుకు తీసుకోవడం జరిగిందన్నారు. 2021-22 సంవత్సరమున హైస్కూల్‌కు పర్మిషన్ ముగియగా రెన్యూవల్ కోసం పంపిన ఫైల్‌ను లీజులో ఉన్న కొన్ని ఇబ్బందుల కారణంగా ఆర్జేడీ ఆఫీసు వారు అక్టోబర్ 31న వెనక్కు పంపారన్నారు. ఆర్.కోదండరాముడు స్కూల్‌ను నడపలేనని డిప్యూటీ ఎడ్యుకేషనల్ ఆఫీసర్‌కు చెప్పిన కారణంగా ఆయన మే 28న ప్రభుత్వ గుర్తింపులేని ఎడిసన్ పాఠశాలలో విద్యార్థులను చేర్చవద్దని ప్రకటన ఇచ్చారన్నారు. పర్మిషన్ లేని కారణంగా ఎడిసన్ స్కూల్ పిల్లలు వేరు వేరు స్కూళ్లలో చేరడం జరిగిందని జ్యోతి స్కూల్‌ను ప్రస్తుతం తాను నడుపుతున్నానన్నారు. ఆర్.కోదండరాముడు తనకు పెద్దమొత్తంలో డబ్బు ఇవ్వవలసి ఉందని దాన్ని అడిగినందుకు నన్ను నా కుటుంబాన్ని ఇబ్బందులకు గురి చేస్తున్నాడని ఈ విషయాలను పోలీసులకు ముందుగానే వివరించడం జరిగిందని జి.కిరణ్‌కుమార్ వివరించారు.

నేడు ఉరవకొండ నియోజకవర్గంలో పర్యటించనున్న ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం

-మాళాపురం, గూళపాళ్యం, నింబగల్లు, పెద్ద కౌకుంట్ల గ్రామాల్లో క్షేత్ర పరిశీలనలు

ఉరవకొండ, జూన్ 19 ప్రభాతవార్త:

మాట్లాడుతున్న మినిస్టీరియల్ సెంట్రల్ టీం లీడర్ (జాయింట్ సెక్రెటరీ, సీఈఓ, పీ.ఎం.ఎఫ్.బి.వై డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్, న్యూఢిల్లీ) రితేష్ చౌహాన్, చిత్రంలో బృందం సభ్యులు

2023-24 రబీ పంట కాలంలో కరవు పరిస్థితులపై క్షేత్రస్థాయిలో పర్యటించి కేంద్ర ప్రభుత్వానికి నివేదిక అందించడానికిగాను నేడు ఉరవకొండ నియోజకవర్గంలో ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం పర్యటించనుంది. మినిస్టీరియల్ సెంట్రల్ టీం లీడర్ (జాయింట్ సెక్రెటరీ, సీఈఓ, పీ.ఎం.ఎఫ్.బి.వై డిపార్ట్‌మెంట్ ఆఫ్ అగ్రికల్చర్ అండ్ ఫార్మర్స్ వెల్ఫేర్, న్యూఢిల్లీ) రితేష్ చౌహాన్, డిపార్ట్‌మెంట్ ఆఫ్ ఎక్స్‌పెండీచర్ డైరెక్టర్ చిన్మయ్ పుండ్లిక్ రాప్ గోత్మారే, రెవిన్యూ, డిజాస్టర్ మేనేజ్‌మెంట్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్, ఏపీఎస్డీఎంఏ రోణకి కూర్మనాథ్ బృందం గురువారం జిల్లా కేంద్రం అనంతపురం నుండి ఉదయం 10.40 గంటలకు విడపనకల్లు మండలం మాళాపురం గ్రామం, అక్కడి నుండి 12 గంటలకు వజ్రకరూరు మండలం గూళపాళ్యం గ్రామం చేరుకొని చేరుకొని కరవు పరిస్థితులపై క్షేత్ర పరిశీలనచేసి రైతులతో ముఖాముఖి నిర్వహించనున్నారు. మధ్యాన్నం 1.30 గంటలకు ఉరవకొండ ఆర్‌అండ్‌బీ గెస్ట్‌హౌస్ చేరుకొని భోజనం విరామం అనంతరం 2.50 గంటలకు ఉరవకొండ మండలంలోని నింబగల్లు గ్రామం చేరుకొని సీపీడబ్ల్యూ స్కీమ్‌కు చెందిన నీరులేక పూర్తిగా అడుగంటిపోయిన సమ్మర్ స్టోరేజీ ట్యాంకులను పరిశీలించనున్నారు. అనంతరం కణేకల్లు మండలంలోని సోల్లాపురం గ్రామంలో పర్యటించిన అనంతరం 3.50 గంటలకు ఉరవకొండ మండలంలోని పెద్ద కౌకుంట్ల గ్రామం చేరుకొని కరవు ప్రభావిత పొలాలను పరిశీలించి రైతులతో మాట్లాడనున్నారు. అనంతరం 6 గంటలకు జిల్లా కేంద్రం అనంతపురం బయలుదేరనున్నారు. ఇంటర్ మినిస్టీరియల్ సెంట్రల్ టీం పర్యటనకు జిల్లా అధికారులు, స్థానిక వ్యవసాయశాఖ అధికారులు అన్ని ఏర్పాట్లు చేశారు.

మలేరియా, డెంగ్యూ జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు అవసరం

-మోపిడి, చిన్నముష్టూరు గ్రామాల్లో అవగాహన కార్యక్రమాలు

ఉరవకొండ, జూన్ 19 ప్రభాతవార్త:

హెల్త్: చిన్నముష్టూరు గ్రామంలో కీటక జనిత వ్యాధులపై ప్రజలకు అవగాహన కల్పిస్తున్న సీహెచ్‌ఓ నాగరంగయ్య

మలేరియా, డెంగ్యూ జ్వరాల బారిన పడకుండా జాగ్రత్తలు పాటించాలని రాకెట్ల పీహెచ్‌సీ కమ్యూనిటీ హెల్త్ ఆఫీసర్ నాగరంగయ్య, హెల్త్ ఎడ్యుకేటర్ ఎస్.మహమ్మద్ షఫీ సూచించారు. మండల పరిధిలోని మోపిడి, చిన్నముష్టూరు గ్రామాల్లో బుధవారం రాకెట్ల పీహెచ్‌సీ ఆధ్వర్యంలో ప్రజలకు కీటక జనిత వ్యాధులపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దోమ కాటువల్ల డెంగ్యూ, మలేరియా, చికున్ గున్యా లాంటి వ్యాధులు వస్తాయని తెలిపారు. దోమలు నీరు నిల్వ ఉన్న ప్రాంతాల్లో అభివృద్ధి చెందుతాయి కనుక అనవసర నీటి నిల్వలు ఉండకుండా చూసుకోవాలన్నారు. నీటిని నిల్వ ఉంచే బానలు, బిందెలు, డ్రమ్ములపై మూతలు వాడాలని సూచించారు. దోమలు పుట్టకుండా, కుట్టకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. దోమ కుట్టకుండా దోమ తెరలు కట్టుకోవాలని, మస్కిటో కాయిల్స్, లిక్విడేటర్లు వినియోగించడం, సాయంత్రం వేళల్లో వేపాకు పొగ వేసుకోవడం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో హెల్త్ సూపర్‌వైజర్ శేఖర్, సీఓ భగవాన్‌దాస్, ఏఎన్‌ఎం అనూష, హెల్త్ అసిస్టెంట్ రాఘవేంద్ర, ఆశ కార్యకర్తలు పాల్గొన్నారు.

దుర్గం రైల్వేస్టేషన్‌ను తనిఖీ చేసిన హుబ్లీ డివిజన్ డిఆర్ఎం...

రాయదుర్గం, జూన్ 19 ప్రభాతవార్త:

రైల్వే సిబ్బందికి దిశనిర్ధేశం చేస్తున్న హుబ్లీ డివిజన్ డిఆర్ఎం హర్షకరే..

రాయదుర్గం రైల్వే స్టేషన్‌ను హుబ్లీ డివిజన్ డిఆర్ఎం హర్షకరే బుధవారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆయన స్పెషల్ ట్రైన్‌లో రాయదుర్గంకు వచ్చారు. అనంతరం రైల్వేట్రాక్‌ను పరిశీలించి భద్రతకు సంబందించిన పలు విషయాలపై క్షుణంగా ఆయన ట్రాక్ వెంకబడి పరిశీలించుకుంటు వచ్చారు. అనంతరం రైల్వే సిబ్బందితో సమావేశం నిర్వహించి వారికి పలు సూచనలు, సలహాలు అందించారు. అలాగే నిర్మాణ దశలో ఉన్న నూతన రైల్వేస్టేషన్ భవనాలను ఆయన పరిశీలించారు. ఆయనతో పాటు పలువురు రైల్వే అధికారులు ఆయన వెంట వచ్చారు. ఇటీవల పశ్చిమబెంగాల్ రాష్ట్రంలో జరిగిన రైలు ప్రమాద ఘటన నేపథ్యంలలో రైలు భద్రతకు సంబందించిన అంశాలపై దిశ నిర్ధేశం చేసినట్లు ఆయన వెల్లడించారు.

మంత్రి పయ్యావుల కేశవ్‌ను కలిసిన ఎంపీ బి.కె.పార్థసారథి

-పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు

ఉరవకొండ, జూన్ 19 ప్రభాతవార్త:

ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్‌కు పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలుపుతున్న హిందూపురం పార్లమెంట్ సభ్యుడు బి.కె.పార్థసారథి

రాష్ట్ర ఆర్థిక, ప్రణాళిక, వాణిజ్య పన్నులు, శాసనసభ వ్యవహారాలశాఖ మంత్రి పయ్యావుల కేశవ్‌ను బుధవారం హిందూపురం పార్లమెంటు సభ్యుడు బి.కె.పార్థసారథి కలిసారు. రాష్ట్ర శాసన సభ కార్యాలయంలో పయ్యావుల కేశవ్ మంత్రిగా బాధ్యతలు చేపట్టిన సందర ్భంగా ఆయన్ను కలిసిన బి.కె.పార్థసారథి పుష్పగుచ్ఛం అందించి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా వారు కొద్దిసేపు పార్టీ, రాష్ట్ర రాజకీయాలపై చర్చించినట్లు సమాచారం.

అధికారులను కలిసిన మండల కన్వీనర్ హనుమంతరెడ్డి....

డి.హీరేహాళ్, జూన్ 19 ప్రభాతవార్త:

మర్యాదపూర్వకంగా ఎస్సైని కలిసిన తెదేపా శ్రేణులు...

మండల కేంద్రంలోని కార్యాలయాలకు వెళుతున్న తెదేపా శ్రేణులు...

తెలుగుదేశం పార్టీ ప్రభుత్వం ఏర్పాటు చేసిన అనంతరం మండల తెదేపా కన్వీనర్ హనుమంతరెడ్డి, మండల తెదేపా నాయ కుల తో కలిసి మర్యా దపూ ర్వ కంగా అధికారులను కలిసి ఆత్మీయ ఫలకరింపు గావిం చారు. బుధవారం ఆయన డి.హీరేహాళ్ మండలానికి చెందిన చెర్లపల్లి ఎంపిటిసి మొండి మల్లన్నకార్జున, తెలుగుదేశం నాయకులు, కార్యకర్తలతో కలిసి ఎంపిడిఓ రఘునాథ్, తహసీల్దార్ బాలీశ్వర్‌రెడ్డి, ఎస్సై గురుప్రసాద్‌రెడ్డిలను ఆత్మీయంగా కలుసుకొని ఆయన వెంట ఉన్న తెదేపా శ్రేణులను వారికి పరిచయం చేశారు. ఈ ఆత్మీయ ఫలకరింపు కార్యక్రమంలో మండలంలోని ఓబుళాపురం, సోమలాపురం, డి.హీరేహాళ్, జాజరకల్లు, హెచ్.సిద్దాపురం, హెచ్ఎస్ తాండ, మల్లప్పనగుడి, హోసగుడ్డం, పులకుర్తి తదితర గ్రామాలకు చెందిన తెలుగుదేశం పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.

గ్రామాలలో ప్రతి కాలనీని శుబ్రంగా వుంచండి ఈఓపిఆర్‌డి వెంకట్‌నాయుడు

బ్రహ్మసముద్రం జూన్ 19 ప్రభాతవార్త,

మోక్కలు నాటుతున్న ఈఓపిఆర్‌డి

మండంలోని కొండాపురం,కోనాపురం గ్రామాలలో ఈఓపిఆర్‌డి వెంకట్‌నాయుడు పర్యటించారు గ్రామాంలోని అంబెద్కర్ కాలనీలో మురికి కాలువను పరిశీలించి శుబ్రం చేయించారు గ్రామాలలో వర్షపునీరు నిలిచినచోట బ్లీచింగ్‌పౌడర్ వేయించిన అనంతరం గ్రామాలలో ప్రతి కాలనీని పరిశుబ్రంగా వుంచాలని వర్షాకాలంలో వర్షపునీరు నిలిచి అంటువ్యాదులు ప్రబలేఅవకాశం వున్నందున వర్షపునీరు నిలిచినచోట శుబ్రంచేయించి బ్లీచింగ్ వేయాలని సచివాలయ సిబ్బందికి సూచించారు.అనంతరం సర్పంచ్ వనితమల్లికార్జునతో కలిసి చెత్తనుండి సంపద తయారీకేంద్రంవద్ద మోక్కలు నాటారు ఈ కార్యక్రమంలో సచివాలయ సిబ్బంది తతులుగుదేశం కార్యకర్తలు పాల్గొన్నారు.

బిబిఎ అండ్ బిసిఎ కోర్సులకు శ్రీనివాస డిగ్రీ కళాశాలకు గుర్తింపు

ధర్మవరం రూరల్, జూన్ 19 ప్రభాతవార్త:

ధర్మవరం పట్టణంలో ఇంటర్మీడియెట్ రెండో సంవత్సరం పూర్తి చేసుకున్

ఎమ్మెల్యేను మర్యాద పూర్వకంగా కలిసిన ఆర్‌డిఓ

ఎమ్మెల్యేకు మొక్కను అందజేస్తున్న ఆర్‌డిఓ

కదిరి, జూన్ 19 ప్రభాతవార్త

కదిరి నియోజకవర్గ ఎమ్మెల్యే కందికుంట వెంకట ప్రసాద్‌ను బుధవారం ఎమ్మెల్యే నివాసంలో కదిరి రెవెన్యూ డివిజనల్ అధికారి ఎస్.వంశీ కృష్ణ మర్యాద పూర్వకంగా కలిశారు. ఎమ్మెల్యేను కలిసి మొక్కను అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. కదిరి నియోజక వర్గంగా భూ సమస్యలపై వివరాలను అడిగి తెలుసుకున్నారు. అసైన్డ్ భూముల వివరాలు, గత ప్రభుత్వంలో మంజూరు చేసిన ఇంటి పట్టాలపై వివరాలు అడిగి తెలుసుకున్నారు. రెవెన్యూ సమస్యలపై ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా సమస్యలు ఆయా మండల తహశీల్దారు కార్యాలయాల్లో పరిష్కరించే విధంగా తగు చర్యలు తీసుకోవాలని ఆర్‌డిఓ వంశీకృష్ణకు ఎమ్మెల్యే కందికుంట సూచించారు.

రాహుల్ గాంధీ పుట్టిన రోజు వేడుకలు

కేక్‌ను కట్ చేసి తినిపించుకుంటున్న కాంగ్రెస్ నాయకులు

అనంతపురం, జూన్ 19 ప్రభాతవార్త బ్యూరో

జాతీయ కాంగ్రెస్‌పార్టీ కార్యాలయంలో ఏఐసిసి మాజీ అధ్యక్షులు, రాయబరేలి పార్లమెంట్ సభ్యులు రాహుల్ గాంధీ 54వ పుట్టిన రోజు సందర్భంగా పార్టీ నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీ అభిమానులతో రాష్ట్ర మైనార్టీ అ ధ్యక్షులు దాదాగాంధీ, రాష్ట్ర ఎస్‌సి సెల్ అధ్యక్షులు సాకే శంకర్, జిల్లా ఉపాధ్యక్షులు కాపు గాజుల వాసు, తదితర నాయకులతో కేక్ కట్ చేసి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో వడ్ల ఆంజినేయులు, రాష్ట్ర అధికార ప్రతినిధి శంకర్ యాదవ్, యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షులు పరమేష్‌రెడ్డి, వజ్రకరూర్ మండల కన్వీనర్ పందికుంట శ్రీకాంత్ వర్మ, ఓబిసి అధ్యక్షులు రామ్‌చరణ్‌యాదవ్, జిల్లా ప్రధాన కార్యదర్శి ఓబులేసు, సోనియా శీన, అబ్బాస్ నగర మైనార్టీ అధ్యక్షులు శర్మస్ వలి, రాజీవ్ కాలనీ కొండరెడ్డి, సుధాకర్, బెస్త రామాంజినేయులు తదితర నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పాల్గొన్నారు.

ఎస్ఆర్ జూనియర్ కళాశాలను సీజ్ చేయండి

ఆర్ఐఓకి వినతిపత్రం అందజేస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జూన్ 19 ప్రభాతవార్త

అనంతపురం నగరంలోని గుత్తి రోడ్డు మార్కెట్‌యార్డు ఎదురుగా ఉన్న ఎస్సార్ జూనియర్ కళాశాల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నదని ఆ కళాశాలను సీజ్ చేయాలని ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో ఆర్ఐఓకి వినతిప్రతం అందజేశారు. ఈసందర్భంగా ఎ స్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి ఓతూరు పరమేష్ మాట్లాడుతూ.. ఎస్సార్ కళాశాల ప్రభుత్వ నిబంధనలకు విరుద్ధంగా నడుస్తున్నదని, ప్రభుత్వం నిర్ణయించిన ఫీజు కాకుండా లక్షల రూపాయల ఫీజును విద్యార్థుల తల్లిదండ్రుల నుంచి ముక్కుపిండి వసలు చేస్తున్నదని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ రాష్ట్ర నాయకురాలు రజిత, జిల్లా ఉపాధ్యక్షుడు సిద్దు, నగర నాయకులు భీమేష్, చందు తదితరులు పాల్గొన్నారు.

ఫాదర్ ఫెర్రర్ ఆశయాలను కొనసాగిస్తాం

ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం న్యూటౌన్, జూన్ 19 ప్రభాతవార్త

జీవిత కాలం పేద ప్రజల అభ్యున్నతికై సేవలంధించిన ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆశయాలు కొనసాగిస్తామని ఎస్సీ, ఎస్టీ సంఘాల జేఏసీ రాష్ట్ర అధ్యక్షులు సాకే హరి పేర్కొన్నారు. బుధవారం ఫాదర్ విన్సెంట్‌ఫెర్రర్ 15వ వర్ధంతి సందర్భంగా జిల్లా కలెక్టర్‌కార్యాలయం ముందున్న ఆయన విగ్రహానికి ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా సాకే హరిమాట్లాడుతూ.. ఫెర్రర్ స్పెయిన్‌దేశంలో జన్మించికరువు జిల్లాలో అడుగుపెట్టి అనేక అభివృద్ధి, చైతన్య కార్యక్రమాలు చేశారని పేద ప్రజలు ఫెర్రర్ ఎప్పటికీ మర్చి పోలేరన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోని ఎస్సీ, ఎస్టీలకు విద్య, వైద్యం, ఇల్లు, స్వయం ఉపాధి రంగాలు కల్పించి ఆదుకున్నారన్నారు. ఈ కార్యక్రమంలో జేఏసీ నాయకులు శివన్న, మారెప్ప, రామకృష్ణ, ఈశ్వరయ్య, గణేష్, ఓబులేసు, రంగస్వామి తదితరులు పాల్గొన్నారు.

గుర్తు తెలియని వ్యక్తి మృతి

అనంతపురం, జూన్ 19 ప్రభాతవార్త ప్రతినిధి

గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం

అనంతపురం నాల్గవ పట్టణ పోలీస్‌స్టేషన్ పరిధిలో రాంనగర్ పాత రైల్వే గేట్ వద్ద ఉన్న స్టేట్ బ్యాంక్ ఏటీఎం దగ్గర, షబ్బీర్ గుజరి షాపు ఎదురుగా ఒక గుర్తు తెలియని వ్యక్తి (60) గత నెలరోజుల నుంచి అక్కడే ఉంటూ గుజిరీ సామాన్లు ఏరి గుజిరి షాపుకు అందిస్తూ ఉండేవాడు, అక్కడే ఉ న్న బ్రిడ్జి కింద ఉండేవాడు. ఈ నెల 17న రాత్రి సదరు వ్యక్తి మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న స్థానిక పోలీసులు ఆ శవాన్ని అనంతపురం ప్రభుత్వాసుపత్రి మార్చురిలో ఉంచడమైంది. కావు ఎవరైనా బంధువులు వస్తే నాల్గవ పోలీస్‌స్టేషన్‌లో సంప్రదించి మృతదేహాన్ని తీసుకెళ్లగలరని కోరారు. ఇతర వివరాకలు సెల్ నెంబర్ 9346010581, 9948823346లో సంప్రదించాలని కోరారు.

ఉత్తమ రైతు అవార్డు అందుకున్న పెరవలి రాము

ఉత్తమ రైతు అవార్డు అందుకుంటున్న పెరవలి రాము

శింగనమల, జూన్ 19 ప్రభాతవార్త

మండల పరిధిలోని పెరవలి గ్రామానికి చెందిన రైతు రాము బుక్కరాయసముద్రం మండలం రెడ్డిపల్లి గ్రామంలో కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ చేతులు మీదుగా మెట్ట వ్యవసాయంలో ఉత్తమ రైతు అవార్డు అందుకున్నారు. ఈ సందర్భంగా గ్రామస్తులు పెరవలి రామును అభినందించారు.

మాజీ సీఎం వైఎస్.జగన్‌ను కలిసిన ఆలూరు దంపతులు

మాజీ సీఎం వైఎస్.జగన్‌మోహన్‌రెడ్డితో మాట్లాడుతున్న ఆలూరు దంపతులు

శింగనమల, జూన్ 19 ప్రభాతవార్త

మాజీ సీఎం వైఎస్. జగన్‌మోహన్ రెడ్డిని విజయవాడలో మాజీ ఎమ్మెల్యే జొన్నలగడ్డ పద్మాతి, మాజీ రాష్ట్ర ప్రభుత్వ విద్య సలహా దారులు ఆలూరు సాంబ శివారెడ్డిలు మర్యాద పూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా వారు నియోజకవర్గంలోని ప్రస్తుత పరిస్థితులపై చర్చించారు.

సచివాలయంలో ఉప ముఖ్యమంత్రి పవన్‌కళ్యాణ్ పోటో ఏర్పాటు

సచివాలయంలో ఉప ముఖ్యమంత్రిగా పవన్‌కళ్యాణ్ పోటో ఏర్పాటు చేస్తున్న దృశ్యం

అనంతపురం రూరల్,జూన్19ప్రభాతవార్త

ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వికరించిన సందర్భగా అనంత రూరల్ మండలం రాచానపల్లి గ్రామ సచివాలయంలో జనసేన,టిడిపి నాయకులు పవన్ కళ్యాణ్ పోటో ఏర్పాటు చేసి కేక్ కట్ చేశారు. ఉప ముఖ్యమంత్రిగా పవన్ కళ్యాణ్ బాధ్యతలు స్వీకరించిడంతో రాష్ట్రంలోని జనసైనికులకు,టిడిపి నాయకులు ఎంతో సంతోషం వ్యక్తం చేయడంతో పాటు సంబరాలు నిర్వహించుకోవడం జరుగుతుందన్నారు. దేశంలో ఎక్కడేగాని పోటీచేసి అన్ని స్థానాలు కైవసం చేసుకున్న పార్టీ లేదని కాని జనసేన పార్టీ రాష్ట్రంలో 21 ఎమ్మెల్యే స్థానాల్లోను అదే విధంగా 2 ఎంపి స్థానాల్లో పోటీచేసి అన్ని స్థానాలను కైవసం చేసుకుని రికార్డు సృష్టించడం జరిగిందన్నారు. సిఎం చంద్రబాబునాయుడు,పవన్ కళ్యాణ్‌లు కేంద్ర ప్రభుత వ్ం సహాయ సహకారంతో రాష్ట్రాన్ని అభివృద్ధి బాటలో ముందుకు తీసుకుపోడం జరుగుతుందన్నారు. ఆదే విధంగా కూటమి ప్రభుత్వం ప్రజా సంక్షేమం కోసం కృషి చేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి,జనసేన, నాయకులు తదితరుల పాల్గొన్నారు.

ఘనంగా చత్రపతి శివాజీ మహరాజ్ పట్టాభిషేక మహోత్సవ దినోత్సవం

చత్రపతి శివాజీ మహరాజ్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

పామిడి, జూన్ 19 ప్రభాతవార్త

చత్రపతి శివాజీ మహరాజ్‌గా ఖ్యాతి పొందిన శివాజీ రాజే బోంస్లే భారతదేశాన మరాఠా సామ్రాజ్యాన్ని నెలకొల్పిన మహనీయుడని రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ సూర్యనారాయణశర్మ, బలకామకృష్ణ, నగరు విశ్వనాథం, జోజోడే కుమార్ కొనియాడారు. చతప్రతి శివాజీ మహరాజ్ పట్టాభిషేక దినోత్సవాన్ని పురష్కరించుకుని బుధవారం పట్టణంలో ద్విచక్రవాహనాల ర్యాలీని చేపట్టిన రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ్ శ్రేణులు ఆయన విగ్రహానికి క్షీరాభిషేకం చేసి పూలమాలలతో ఘనంగా నివాళులు అర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ధర్మాన్ని, హిందూ సంస్కృతిని, హిందూ సమాజాన్ని సంరక్షించిన వారిలో అగ్రగణ్యుడుగా పేరుగాంచిన చత్రపతి శివాజీ మహరాజ్ పట్టాభిషేక దినోత్సవాన్ని హిందూ సామ్రాజ్య దినోత్సవంగా జరుపుకుంటారని తెలిపారు. పరమత సహనం, స్త్రీల పట్ల గౌరవం తల్లి వద్ద నేర్చుకుని తండ్రి పొందిన పరాజయాలను క్షుణ్ణంగా అధ్యాయనం చేస్తూ అనతికాలంలోనే శివాజీ యుద్ధతంత్రాలలో నిష్ణాతుడయ్యాడని సకల విద్యలు తెలుసుకున్న ఆయన మరాఠా సామ్రాజ్య స్థాపనే లక్ష్యంగా వ్యూహాలకు పదును పెట్టడం జరిగిందన్నారు. హర హర మహాదేవ అంటూ యుద్ధ రంగంలో విజృంభిస్తూ శత్రువులను అంతమొందించిన వీరుడు చత్రపతి శివాజీ మహారాజ్ అన్నారు. దేశంలో 50 శాతం రిజర్వేషన్‌ను కల్పించిన ఘనత చత్రపతి శివాజీ మహరాజ్ వంశస్థులదే అని శివాజీ మనువడైన చత్రపతి సాహూమహరాజ్ తీసుకొచ్చిన ఎవరి జనాభా ఎంతో వారి వాటా అంతే అనే నినాదం స్ఫూర్తిగా చత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలకు అనుగుణంగా ప్రతిఒక్కరూ ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో రాష్ట్రీయ స్వయం సేవక్ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

21న అంతర్జాతీయ యోగా దినోత్సవం

- యోగా శిక్షకురాలు సంధ్య

పామిడి, జూన్ 19 ప్రభాతవార్త

పట్టణంలోని శ్రీ సరస్వతీ విద్యామందిరం క్రీడా మైదానం నందు ఈనెల 21న ఉదయం 6 గంటలకు 10వ అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని నిర్వ హిస్తున్నట్లు యోగా శిక్షకురాలు సంధ్య 'బుధవారం' ప్రభాతవార్తకు తెలిపారు. యోగా చేయటం ద్వార సంపూర్ణ ఆరోగ్యాన్ని పొందవచ్చని అందువల్ల ప్రతిఒక్కరూ యోగా చేయాలని సూచించారు. అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురష్కరించుకుని గురువారం ఉదయం ప్రభుత్వ, ప్రైవేట్ పాఠశాలల విద్యార్థినీ విద్యార్థులతో కలిసి పట్టణంలో ర్యాలీ చేపట్టి అంబేద్కర్ సర్కిల్‌లో మానవహారాన్ని నిర్వహిస్తాని శుక్రవారం శ్రీ సరస్వతీ విద్యా మందిరంలో యోగాపై ప్రత్యేక కార్యక్రమాన్ని చేపడుతున్నామని ప్రతిఒక్కరూ హాజరై జయప్రదం చేయాలని యోగా శిక్షకురాలు సంధ్య కోరారు.

మంత్రి సవితను కలిసిన జిల్లా కురువ సంఘం నేతలు

మంత్రి సవితకు పూల బొకేను అందజేస్తున్న జిల్లా కురువ సంఘం నేతలు

శింగనమల, జూన్ 19 ప్రభాతవార్త

రాష్ట్రంలో నూతన బిసి మంత్రిగా బాధ్యతలు స్వీకరించిన సవితమ్మను విజయవాడలో బుధవారం రాష్ట్ర కురువ సంఘం అధ్యక్షులు కురువ కృష్ణమూర్తి అనంతపురం జిల్లా కురువ సంఘం అధ్యక్షులు తుప్పటి ఈశ్వరయ్య, జిల్లా వర్కింగ్‌ప్రెసిడెంట్ బ్యాళ్ల నాగేంద్రలు మర్యాద పూర్వకంగా కలిసి పూల బొకేను అందించి శుభాకాక్షలు తెలిపారు. అనంతరం త్వరలోనే జిల్లా కేంద్రంలో భారీ సన్మాన సభ కార్యక్రమాన్ని ఏర్పాటు చేయనున్నట్లు ఈ కార్యక్రమానికి ఉమ్మడి అనంతపురం జిల్లాలోని కురువ కులస్తులు, బిసి నేతలు పెద్ద ఎత్తున తరలివచ్చి ర్యాలీ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కోశాధికారి చిట్రా శీనయ్య, జిల్లా అధికార ప్రతినిధి డివిటి సోమశేఖర్, బిజెపి కాటమయ్య, జిల్లా ఉపాధ్యక్షులు నీళ్లపాళ్ల నాగరాజు, గువ్వల రామకృష్ణ, కె.ఆంజినేయులు, రెబ్బల శ్రీనివాస్, గిరక మురళీ, తదితరులు పాల్గొన్నారు.

అయ్యా మంత్రివర్యులారా... మేమూ ప్రజాసేవకులమే...

మా ఉద్యోగుల పట్ల దూషణలు వద్దు...

ప్రజాసమస్యల పరిష్కార సహకారమే ముద్దు...

- ఎ.పి.వర్క్‌చార్జ్‌డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.కలందర్

గుంతకల్లు అర్బన్, జూన్ 19 ప్రభాతవార్త

ఎ.పి.వర్క్‌చార్జ్‌డ్ ఉద్యోగుల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కె.కలందర్

మేము కూడా ప్రజా పరిపాలనలో ఉద్యోగులుగా సేవకులమన్న నగ్నసత్యాన్ని విస్మరింపు తీరులో ఇష్టారాజ్యంగా ప్రజాదర్బారులో దూషణలతో వేధింపులకు పాల్పడుతూ ఓ ఇరువురు మంత్రివర్యుల చేష్టలను తీవ్రంగా ఖండిస్తున్నామని ఎ.పి.రాష్ట్ర ఇరిగేషన్, పంచాయితీరాజ్, ఆర్ అండ్ బి., మున్సిపల్ ఎంప్లాయిస్ యూనియన్, వర్క్‌చార్జ్‌డ్ ఉద్యోగుల సంఘాల రాష్ట్ర అధ్యక్షుడు కె.కలందర్ ఆవేదన వ్యక్తం చేశారు. బుధవారం ఆయన ఓ ప్రకటనలో తెలిపిన వివరాల మేరకు... రాష్ట్ర వ్యవసాయశాఖ మం త్రి అచ్చెంనాయుడుతో పాటు కాబోయే అసెంబ్లీ స్పీకర్‌గా ఎంపికయ్యే సూచనలున్న అయ్యన్నపాత్రుడు తమ విశిష్ట ఉన్నత పదవుల బాధ్యతల విస్మరింపుగా ఉద్యోగుల పట్ల వారి మనోభావాలను దెబ్బతీసేలా ఆత్మగౌరవాలకు భంగకరంగా వ్యాఖ్యలు చేయడం తగునా మంత్రివర్యులారా... అంటూ ప్రశ్నించారు. ఉద్యోగుల పట్ల స్నేహపూర్వకంగా ప్రజాసమస్యల పరిష్కారంలో సహకారం ముద్దు అన్న సత్యాన్ని పాలకులు గుర్తించాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందన్నారు. గతం నుండి ప్రస్తుతం వరకు ఉద్యోగులు ఆయా ప్రభుత్వాల నుండి అవమానాలు, ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొనడం పరిపాటిగా మారిందని, ఉద్యోగుల తలరాతలు మాత్రం నిరంతరం పోరాటాలే శరణ్యం కావడం దౌర్భాగ్యంగా ఉందన్నారు. ఉద్యోగులకు ఏ ప్రభుత్వం వచ్చినా శాపంగా తిప్పలు తప్పవని, ఉద్యోగులుగా ఆయా విధులను జాగ్రత్తగా నిర్వహించాలని ఉద్యోగులకు తనవంతుగా హితవుగా పిలుపునిస్తున్నామన్నారు. ఉద్యోగుల పట్ల గత ప్రభుత్వంలో పాలకులు చేపట్టిన చర్యలపై ప్రజాక్షేత్రంలో ప్రజాతీర్పు ఏమేరకు స్పష్టమైందో ఓమారు గుర్ి్తంచాలన్నారు. ఏదిఏమైనా ఉద్యోగుల పట్ల తూలనాడటం పాలకులుగా తగదని, కేవలం తాము కూడా ప్రజాసేవకులమే అన్న సత్యాన్ని పాలకులు గుర్తించాలని, మీరు పాలకులుగా మీ భాధ్యతలకు ఉద్యోగులుగా మా వంతు భాధ్యతల నిర్వహణ ఉంటుందని, అది మా ఉద్యోగుల పాలిట శాపంగా పరిణమించేలా పాలకులు దూషణలతో కించపరుస్తూ ఉద్యోగుల మనోభావాలను దెబ్బతీసేలా ఉండకూడదని మంత్రివర్యులకు హితవుగా విన్నవించుకుంటున్నామన్నారు. ఏదిఏమైనా ప్రభుత్వాలకు ప్రజలకు మధ్య వారిధిగా విధులను నిర్వహించడం ఉద్యోగుల లక్ష్యమన్నారు. ఉద్యోగులుగా తాము, పాలకులుగా మీరు ప్రజలకు సేవలందిస్తూ రాష్ట్ర అభివృద్ధికి దోహదపడేలా భాధ్యతలు స్నేహపూర్వకంగా ఉంటే అటు రాష్ట్రం అభివృద్ధి, ఇటు ప్రజాసమస్యల పరిష్కారం దిశగా సేవలుండేలా విధివిధానాలు ఉండాలని తనవంతు ఉద్యోగుల పక్షాన ప్రభుత్వంకు విన్నవిస్తున్నానన్నారు.

వైకాపా నాయకురాలి అరటి మొక్కలు ధ్వంసం

నాశనం చేసిన అరటి పిలకలను పరిశీలిస్తున్న పోలీసులు

తాడిపత్రి, జూన్ 19, ప్రభాతవార్త

యాడికి మండలం పెద్దపేట గ్రామానికి చెందిన వైకాపా నాయకురాలు లక్ష్మిదేవికి చెందిన అరటి మొక్కలను బుధవారం గుర్తు తెలియని వ్యక్తులు ధ్వంసం చేశారు. మూడు నెలలుగా సాగుచేసుకుంటున్న అరటి పంటను ఇలా ధ్వంసం చేయడంతో రూ. 20 వేలు వరకు నష్టం వాటిల్లినట్లు బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. సమాచారం అందుకున్న ఏఎస్సై వెంకటేష్ సిబ్బందితో కలసి సంఘటనా స్థలానికి వెళ్లి పరిశీలించారు. బాధితుల ఫిర్యాదును అందుకున్న పోలీసులు అనుమానితున్ని అదుపులోకి తీసుకొని విచారిస్తున్నారు. విషయం తెలుసుకున్న ఎస్పీ గౌతమి శాలి మరింత లోతుగా విచారించేందుకు సీసీఎస్ సీఐ జనార్ధన్‌ను సంఘటనా స్థలానికి పంపించారు. బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని పోలీసులు తెలిపారు. వైకాపా తరపున ప్రచారం చేసినందుకే తెదేపా నాయకులు కక్షగట్టి ఇలా చేశారని బాధితురాలు లక్ష్మిదేవి ఆరోపించారు. వైకాపా నాయకులు వెంకట్రామిరెడ్డి, రామకృష్ణారెడ్డి తదితరులు ఘటనా స్థలానికి వెళ్లి లక్ష్మిదేవితో ఘటన జరిగిన తీరును తెలుసుకున్నారు.

ద్విచక్ర వాహనం అదుపుతప్పి ఇరువురికి గాయాలు

ఓబుళదేవరచెరువు, జూన్ 19, ప్రభాతవార్త

ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న గంగిరెడ్డి

మండల పరిధిలోని చౌడేపల్లి వద్ద ద్విచక్ర వాహనం అదుపు తప్పి ఇరువురు టిడిపి నాయకులు గాయపడినట్లు స్థానికులు తెలిపారు. ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు బుధవారం తంగేడుకుంటలో శోత్రియం రైతులకు వేరుశనగ కాయల పంపిణీ కార్యక్రమానికి వెళ్లి ద్విచక్ర వాహనంలో తిరిగి వస్తుండగా కుక్క అడ్డుగా రావడంతో ద్విచక్ర వాహనం అదుపు తప్పి మామిళ్లకుంట్లపల్లికి చెందిన కుర్లి గంగిరెడ్డి, డబురువారిపల్లికి చెందిన ఎద్దుల శివారెడ్డిలు తీవ్రంగా గాయపడ్డారు. స్థానికులు డబురువారిపల్లి గ్రామానికి చెందిన టిడిపి నాయకులు ఎద్దుల కరుణాకర్‌రెడ్డి, అనిల్ కుమార్, తలారి జగదీష్, ఆమీర్‌లకు సమాచారం అందించారు. గాయపడ్డ వారిని ప్రైవేటు వాహ నంలో కదిరిలోని ఒ ప్రైవేట్ ఆసుపత్రికి తరలించి వైద్య చికిత్సలు చేయించినట్లు సమాచారం.

రైతులను అన్నివిధాలా ఆదుక్కుంటాం.. ఎమ్మెల్యే బండారు శ్రావణిశ్రీ

సమావేశంలో మాట్లడుతున్న ఎమ్మెల్యే శ్రావణీశ్రీ

బుక్కరాయసముద్రం జూన్ 19 ప్రభాతవార్త

రైతులను ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు అన్నివిధాలుగా ఆదుకుంటారని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ అన్నారు.బుదవారం బుక్కరాయసముద్రం మండల పరిదిలోని రెడ్డిపల్లి లోని కృషి విజ్ఞాన కేంద్రంలో వ్యవసాయశాఖ ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన 17వ విడత పి.యం.కిసాన్ నిధులు విడుదల కార్యక్రమంలో ముఖ్య అథితులుగా పాల్గొన్నారు.అనంతరం ప్రధానమంత్రి 100 మంది రైతులతో టెలికాన్ఫరెన్స్‌లో పాల్గొన్నారు.ఈ సందర్భంగ ఎమ్మెల్యే మాట్లడుతూ రైతులకు ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వ్యవసాయానికి పెట్టుబడి సాయం కింద ఏటా అన్నదాత పథకం కింద రూ,20,000 ఆర్థిక సహాయం అందజేయనున్నారు.వ్యవసాయ విశ్వవిద్యాలయం నుండి రైతులకు వ్యవసాయ సాగుకు అవసరమైన మెళకువలు.పరిజ్ఞానాన్ని అందజేయడం జరుగుతుందన్నారు.అనంతరం ఉత్తం విన్నూత రైతు అవార్డు గ్రహీతలను ఎమ్మెల్యే అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ సునీత, శాస్త్రవేత్తలు, రైతులు తదితిరులు పాల్గొన్నారు.

కరువు బృందానికి వినతిపత్రం అందచేసిన బిజెపి నాయకులు

కరువు బృందానికి వినతిపత్రం అందచేస్తున్న బిజెపి నాయకులు

అమడగూరు, జూన్ 19 ప్రభాతవార్త

జిల్లాలో పర్యటించిన కరువు బృందానికి బుధవారం బిజెపి నాయకులు వినతిపత్రం అందచేశారు. ఈ సందర్భంగా బిజెపి నాయకులు మాట్లాడుతూ ఉమ్మడి అనంతపురం జిల్లాలో ఎక్కువ వ్యవసాయ భూమి వర్షాధారం మీద ఆధారపడిందని ముఖ్యంగా సత్యసాయి జిల్లాలో 90 శాతం పైగా వర్షంపై ఆధారపడి జీవనం సాగిస్తున్నారన్నారు. ఈ ప్రాంతంలో సకాలంలో వర్షాలు పడక పంట నష్టం జరుగుతోందన్నారు. అకాల వర్షాల కారణంగా పంట నష్టం జరుగుతోందన్నారు. తీవ్రమైన ఎండలు, కరువు కాటకాలతో జిల్లా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ప్రత్యేక పరిస్థితుల దృష్ట్యా రైతులకు న్యాయం చేయాలని వారు కోరారు.

పిఎం కిసాన్ సన్మానిధి కరువు మండలాలకు ప్రత్యేకంగా గుర్తించి ఎక్కువ నిధులు కేటాయించాలని, జిల్లాలో వ్యవసాయ ఆనంద పరిక్రమంలో ఏర్పాటు చేయాలని, రైతులకు వ్యవసాయ పెట్టుబడి ఖర్చు విపరీతంగా పెరిగిందని కానీ రైతులకు గిట్టుబాటు ధర లభించడంలేదన్నారు. ప్రకృతి వ్యవసాయం చేసే రైతులకు ప్రభుత్వ ప్రోత్సాహకాలు అందడంలేదన్నారు. రైతులు అధిక మోతాదులో రసాయన ఎరువులు వాడడంతో భూసారం నశించి పోతోందన్నారు. దీనిపై చర్యలు తీసుకోవాలన్నారు. రైతులకు అవగాహన కల్పించే కార్యక్రమాలు ఏర్పాటు చేయాలన్నారు. జిల్లాలో వేరుశనగ విత్తనాలతో పాటు ప్రత్యామ్నాయ పంటలైన చిరుధాన్యాల సాగు ప్రోత్సాహించేందుకు ప్రభుత్వం కృషి చేయాలన్నారు. ప్రభుత్వం సరఫరా చేస్తున్న విత్తనాల్లో నాణ్యతలేని కారణంగా రైతులు తీవ్రంగా నష్టపోతున్నారన్నారు. దీనిపై విచారణ జరిపించాలన్నారు. కేంద్ర ప్రభుత్వం ప్రకృతి వ్యవసాయం చేసుకునే రైతులకు ఎకరాకు 50 వేల రూపాయలు ఇస్తున్న "పరంపరాగత్ కృషి వికాస్ యోజన" నిధులు రైతులకు అందడంలేదని దీనిపై విచారణ చేపట్టి రైతులకు అందేవిధంగా చూడాలన్నారు. ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బిజెపి కిసాన్ మెర్చా ఆర్గానిక్ స్టేట్ కన్వీనర్ చింతా శరత్‌కుమార్‌రెడ్డి, కిసాన్ జిల్లా ప్రధాన కార్యదర్శి సమీయుల్లా, మండల అధ్యక్షులు సురేందర్‌రెడ్డి, హనుమంతుయాదవ్, శంకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

సికిల్ సెల్ రక్తహీనతపై ప్రాణాంతకం

- అవగాహన కార్యక్రమంలో డాక్టర్ కమల్‌రోహిత్

సికిల్ సెల్ రక్త హీనతపై అవగాహ కలిగిస్తున్న డాక్టర్ కమల్ రోహిత్

ఓబుళదేవరచెరువు, జూన్ 19, ప్రభాతవార్త

వారసత వ్ంగా వచ్చే ఎర్రరక్త కణాల రుగ్మతల సమూహమైన సికిల్ సెల్ రక్తహీనత వ్యాధి పట్ల అవగాహన, జాగ్రత్త లేకుండే ప్రాణాపాయమేనని వైద్యాధికారి డాక్టర్ కమల్ రోహిత్ పేర్కొన్నారు. ప్రపంచ సికిల్ సెల్ రక్తహీనత దినోత్సవం సందర్భంగా బుధవారం స్థానిక ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో గర్భిణిలకు, బాలింతలకుఅవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....2047 నాటికి సికిల్ సెల్ రక్తహీనత వ్యాధిని నిర్మూలించే మిషన్‌ను కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు సంయుక్తంగా ఏర్పాటు చేశాయన్నారు. ప్రధానంగా ప్రభావిత గిరిజన ప్రాంతాల్లో 0-4 వయసు ఉన్న ఏడు కోట్ల మందికి అవగాహన కల్పిస్తూ సార్వత్రిక నిర్ధారణ పరీక్షలు, కౌన్సిలింగ్ నిర్వహించడం ఈ మిషన్ లక్ష్యం అన్నారు. రక్తకణాల సంఖ్య తగ్గడం, కళ్ళు పసుపు రంగులో మారడం, తీవ్ర కీళ్ల మరియు ఒళ్ళు నొప్పులు, వ్యాసలో ఇబ్బంది, ఆలసట, గర్భధారణ సమయంలో సమస్యలు, అవయవ నష్టం ఈ వ్యాధి లక్షణాలు అన్నారు. జన్యుపరంగా తల్లిదండ్రుల నుండి చిన్నపిల్లలకు ఈ వ్యాధి ప్రధానంగా సోకే ప్రమాదం ఉందన్నారు. సకాలంలో పరీక్షలు చేయించుకోవడం, సత్వర చికిత్స ద్వారా ఈ వ్యాధిని నివారించవచ్చున

04ATP18_04ATP18.qxd 19-06-2024 PM 10:31 Page 1

శోత్రియం రైతులందరికి పట్టాదారు పాసుపుస్తకం

- రైతుల సంక్షేమమే టిడిపి ధ్యేయం - ఎమ్మెల్యే సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి

విత్తన వేరుశనను పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే, మాజీ మంత్రి

ఓబుళదేవరచెరువు, జూన్ 19, ప్రభాతవార్త

శోత్రియం రైతుల చిరకాల వాంఛ పట్టాదారు పాసుపుస్తకం దాన్ని సార్థకత చేకూర్చే బాధ్యత తమదేనని ఎమ్మెల్యే సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డి తంగేడుకుంట రైతులకు హామీ ఇచ్చారు. బుధవారం మండల పరిధిలోని తంగేడుకుంట పంచా యితీలోని 658 మంది శోత్రియ భూముల రైతులకు ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన వేరుశనగ కాయల పంపిణీ కార్యక్రమానికి ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి, మాజీ మంత్రి పల్లె రఘునాథరెడ్డిలు ముఖ్యఅతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రైతులకు నాణ్యమైన వేరుశనగ కాయలను ప్రభుత్వం నుంచి అందచేస్తున్నట్లు తెలిపారు. ప్రతి రైతు సకాలంలో పంటలు సాగు చేసుకుని అత్యధిక దిగుబడి సాధించాలన్నారు. రైతుల సంక్షేమమే ధ్యేయంగా ఎన్నికల ముందు టిడిపి అధినేత చంద్రబాబు నాయుడు టిడిపి మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ మేరకు పంట పెట్టుబడి ఆర్థికసాయం కింద ప్రతి యేటా రూ 20 వేలు అందచేయడం జరుగుతుందనా న్నారు. అంతే కాకుండా తంగేడుకుంట సర్వతోముఖాభివృద్ధికి పల్లె కుటుంబం తోనే సాధ్యం అన్నారు. తాను ఎమ్మెల్యే, విఫ్, ఛీఫ్ విఫ్, మంత్రిగా ఉన్న కాలంలోనే తారు రోడ్లు, సిమెంట్ రోడ్లు, తాగు నీటి పథకాలు విరివిగా అందించాన న్నారు. అంతే కాకుండా శోత్రియం రైతులకు టెన్‌వన్ ద్వారా పంట రుణాలు ఇప్పించి ఈ ప్రాంత రైతుల అభివృద్ధి, సంక్షేమానికి పాటు పడ్డానని ప్రజలకు గుర్తుచేశారు. ఇందులో భాగంగానే నేడు 700 మంది శోత్రియం రైతులకు 600 క్వింటాల్ల వేరుశవిత్తనం పంపిణీకి శ్రీకారం చుట్టామన్నారు. అనంతరం పలువురు రైతులకు వేరుశనగ విత్తనాన్ని అందచేశారు. అంతకు ముందు ఎమ్మెల్యే పల్లె సింధూరరెడ్డి తొలి అధికారిక పర్యటనలో పాల్గొన్న సందర్భంగా మండలంలోని టిడిపి, జనసేన, బిజేపి నాయకులు పెద్ద ఎత్తున తంగేడుకుంటకు చేరుకుని డప్ప శబ్దాలు చేస్తూ, పూల వర్షం కురిపించి, బాణాసంచా పేల్చుతూ, మహిళల మంగళహారతులతో అపూర్వస్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ ఖాజాభి, వ్యవసాయ అధికారి ఇలియాజ్ అహ్మద్, సర్పంచ్ అభిదాభాను, ఎంపీపీ పర్వీన్‌భాను, జడ్పిటిసి మాజీ సభ్యుడు పిట్టా ఓబుళరెడ్డి, కన్వీనర్ జయచంద్ర, అడ్వకేట్ రాజశేఖర్, రాష్ట్ర టిడిపి బిసి సెల్ కార్యదర్శి అంజినప్ప, ఎంపిటిసి శ్రీనివాసులు, నాయకులు ఎద్దుల ప్రమోద్‌కుమార్‌రెడ్డి, జాకీర్ అహ్మద్, బడిశం రామాంజినేయులు, ఇడగొట్టు ఆంజనేయులు, చౌట కిష్టప్ప, చాకివేల శ్రీనివాసులు, అంజన్‌రెడ్డి, సాంబశివారెడ్డి, బాలక్రిష్ణారెడ్డి, గొర్ల శంకర, చంద్రాయుడు, ఇర్షాద్, చలపతి, జెరిపిటి ప్రసాద్, ఎద్దుల శివారెడ్డి, బడిశం సురేష్, శేషయ్యగారిపల్లి గంగులప్ప, మాజీ ఫీల్డ్ అసిస్టెంట్‌లు మల్లికార్జున, రామాంజినేయులు, మస్తానమ్మ, రామానాయుడు తదితరులు పాల్గొన్నారు.

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సింధూరరెడ్డి

మంత్రి సవితను కలిసిన దేవళ్ల మురళీ

అనంతపురం, జూన్ 19 ప్రభాతవార్త బ్యూరో

సత్యసాయి జిల్లా పెనుకొండ ఎమ్మెల్యే ఎస్.సవిత మంచి మెజార్టీతో ఎమ్మెల్యేగా గెలుపొంది రాష్ట్ర మంత్రిగా ప్రమాణ స్వీకారం చేసిన తర్వాత తనకు కేటాయించిన శాఖ బిసి సంక్షేమం చేనేత టెక్స్‌టైల్స్ మంత్రిగా బాధ్యతలు స్వీకరిస్తున్న తరుణంలో రాష్ట్ర వడ్డెర కార్పోరేషన్ మాజీ చైర్మన్ రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యదర్శి దేవళ్ల మురళీ మర్యాద పూర్వకరంగా మంగళగిరిలోని సవిత నివాసంలో వారిని కలిసి పుష్పగుచ్చం, దుశ్శాలువాతో అభినందించారు. ఈ సందర్భంగా దేవళ్ల మురళీ మాట్లాడుతూ.. సవిత నియోజకవర్గ ప్రజలతోపాటు రాష్ట్ర ప్రజలకు ఎంతో సేవ చేస్తారని ఆశాభావం వ్యక్తం చేశారు. సవిత చాలా పట్టుదల గల మనిషి అని శాఖపరంగా మంచి నిర్ణయాలు తీసుకొని ప్రజల అభివృద్ధిని కోరుకున్నారు. ఈ సందర్భంగా సవిత మాట్లాడుతూ.. తన గెలుపులో నియోజకవర్గ ప్రజల ఆశీస్సులు, దేవళ్ల మురళీ లాంటి నాయకులు కృషి ఎంతో ఉందని మురళిని కొనియాడారు. సవితమ్మను కలిసిన వారిలో మురళీతోపాటు అనంతపురం జిల్లా వడ్డెర్ల సంఘం జిల్లా ఉపాధ్యక్షులు గుంతకల్లుకు చెందిన వడ్డే మునిస్వామి తదితరులు ఉన్నారు.

మంత్రి సవితకు పుష్పగుచ్చాలు అందజేస్తున్న దేవళ్ల మురళీ

మహిళలు ఆర్థికంగా నిలబడేందుకు సహకార పరపతి సంఘం దోహదపడుతుంది

- ఆర్డీటి ఉమెన్ సెక్టార్ డైరెక్టర్ విశాల ఫెర్రర్

సమావేశంలో మాట్లాడుతున్న ఉమెన్ సెక్టార్ డైరెక్టర్ విశాల ఫెర్రర్, హాజరైన మహిళలు

బత్తలపల్లి, జూన్ 19 ప్రభాతవార్త

మహిళల ఆర్థికంగా నిలబడేందుకు చైతన్య మహిళా పరస్పర సహాయక సహకార పొదుపు, పరపతి సంఘం ఎంతగానో దోహదపడుతుందని ఆర్డీటి ఉమెన్ సెక్టార్ డైరెక్టర్ విశాల ఫెర్రర్ అన్నారు. బుధవారం మండలకేంద్రంలోని ఆర్‌కే ఫంక్షన్ హాలులో ఆర్డీ ప్రమీలా కుమారి అధ్యక్షతన మహిళా సాధికార సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా హాజరైన విశాల ఫెర్రర్ మాట్లాడుతూ మహిళలు ఇతరుల మీద ఆధారపడకుండా, ధైర్యము, విలువ, గౌరవంతో జీవించాలని కోరారు. ప్రతి మహిళా లక్షాధికారి కావాలన్నారు. మహిళలు ఆర్థికంగా నిలబడేందుకు ఆర్డీటి సంస్థ అనేక రకాలైన ప్రోత్సా హకాలను మహిళలకు కల్పించడం జరిగిందన్నారు. మండలంలోని ప్రతి మహిళ ఐకమత్యంతో ముందుకు సాగితే ఆర్డీటి వ్యవస్థాపకులు దివంగత ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ ఆశయం నెరవేరుతుందన్నారు. ఆర్డీ ప్రమీళా కుమారి మాట్లాడుతూ మండలంలో కుటుంభ అవసరాల కోసం ఇబ్బందులు పడుతున్న మహిళలందరూ కలసి వుమెన్ కోఆపరేటివ్ బ్యాంకును ఏర్పాటు చేసుకున్నారన్నారు. ఇతరుల వద్ద వడ్డీకి అప్పులు తీసుకుంటే ఆ వడ్డీ వారికే పోతుందని, మహిళలందరూ కొంత పెట్టుబడి పెట్టుకుని రుణాలు తీసుకుని తిరిగి కట్టడం వలన ఆదాయం కూడా వాళ్లకే వుంటుందన్నారు. దీని కోసమే బత్తలపల్లి ఎస్టీ కాలనీలో ఉమెన్ కోఆపరేటివ్ సొసైటీని ప్రారంభించారన్నారు. ఈ బ్యాంకు ద్వారా కుటుంబంలో ఏ చిన్న అవసరమొచ్చినా రుణాలు తీసుకోవచ్చునన్నారు. ఇప్పటికే ఈ సొసైటీలో 558మంది మహిళలు సభ్యులుగా చేరి రూ. 25లక్షలు జమచేసారన్నారు. అనంతరం సహకార సొసైటి బ్యాంకును విశాల ఫెర్రర్ రిబ్బన్ కత్తిరించి ప్రారంభించారు. ఈ సహకార బ్యాంకులో 15మంది బోర్డ్ ఆఫ్ మెంబర్ ఉన్నారు. ఈ సొసైటీ అధ్యక్షురాలిగా గుమ్మళ్లకుంట నారాయణమ్మ, ఉపాధ్యక్షురాలిగా డి.చెర్లోపల్లి వీరమ్మ, కార్యదర్శిగా ముష్టూరు జయలక్ష్మి, సహాయ కార్యదర్శిగా జ్వాలాపురం నాగలక్ష్మి, ట్రెజరర్‌గా దంపెట్ల లతమ్మ తదితరులు వున్నారన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్‌ఆర్డీ ధనలక్ష్మి, అకౌంటెంట్ వెంకటేష, ఎస్‌టిఎల్ సంజీవ్ కుమార్, ఏటిఎల్ రుక్మాంగద, బత్తలపల్లి సిఓలు నాగరాజు, తిమ్మరాజు, వెంకటేష, జయలక్ష్మి, శోభారాణి, మహిళలు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరిటాల సునీతకు పలువురు శుభాకాంక్షలు

రామగిరి, జూన్ 19 ప్రభాతవార్త

రాప్తాడు నియోజకవర్గ శాసన సభ్యులు పరిటాల సునీతను వెంకటాపురం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ అధికారులు, పోలీసు అధికారులు, టీచర్లు, టిడిపి, జనసేన నాయకులు, కార్యకర్తలు మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలు అందించి శుభాకాంక్షలు తెలియజేశారు.

దేశ భవిష్యత్తుకు విద్యార్థులే పునాదులు

- నేటి బాలలే రేపటి పౌరులు..ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలను అందజేస్తున్న ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ

బుక్కరాయసముద్రం జూన్ 19 ప్రభాతవార్త

దేశ భవిష్యత్తు విద్యార్థులే పుణాదులుగా నిలవాలి దేశ చరిత్రను మార్చే సత్తా ఒక విద్యార్థులకే ఉంది అందుకే నేటి బాలలే రేపటి పౌరులని శింగనమల ఎమ్మెల్యే బండారు శ్రావణీశ్రీ అన్నారు.బదవారం బుక్కరాయ సముద్రం మండల పరిదిలోని కొర్రపాడు గ్రామంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఆద్వర్యంలో ఏర్పాటు చేసిన నేను బడికి పోతా కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగ విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీచేసి పాఠశాల ఆవరణంలో మొక్కలు నాటారు.అనంతరం ఎమ్మెల్యే మాట్లడుతూ ప్రతి తల్లిదండ్రులు పిల్లలు బడి బయట లేకుండా పాఠశాలనందు చేర్పించి విద్యావంతులుగా తీర్చిదిద్దేందుకు కృషిచేయాలన్నారు.ప్రభుత్వం తరుపున రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు బడికి పోయే ప్రతి విద్యార్థికి తల్లికి వందనం కింద రూ,15000లు ఆర్థిక సహాయం అందజేయుటకు శ్రీకారం చుట్టనున్నారు.ప్రతి విద్యార్థి ఉన్నతమైన చదువులు చదివి మంచి పేరు ప్రతిష్టలుతీసుకరావాలని విద్యార్థులకు పిలుపునిచ్చారు. అనంతరం విద్యార్థులకు మధ్యానం వడ్డించే భోజనాన్ని నాణ్యత రుచి గురించి పరిశీలించారు.ఈ కార్యక్రమంలో వారితోపాటు ఎంపీపీ సునీత,టిడిపి జిల్లా ఉపాధ్యక్షులు పసుపుల హనుమంతురెడ్డి,టిడిపి జిల్లా అదికార ప్రతినిధి పర్వతనేని శ్రీధర్‌బాబు,మాజీ సర్పంచు మల్లేష్,తోపాటు పలువురు టిడిపి నాయకులు,కార్యకర్తలు,ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ఏసీఏ సౌత్ జోన్ అండర్-23 ఇంటర్ డిస్ట్రిక్ ఛాంపియన్ అనంతపురం జట్టు

- ఏడిసిఏ సెక్రటరీ కె.మధు ఆచారి

విజేతగా నిలచిన అనంతపురం జట్టు

అనంతపురం క్లాక్‌టవర్,జూన్ 19,భ్రాతవార్త

అనంతపురం డిస్ట్రిక్ క్రికెట్ అసోసియేషన్ ఏసిఏ సౌత్ జోన్ అండర్-23 ఇంటర్ డిస్ట్రిక్ మ్యాచ్‌లు జరిగాయి.బి గ్రౌండ్‌లో అనంతపురం వర్సెస్ కడప జట్ల మద్య మ్యాచ్ జరిగినది.టాస్ గెలచి అనంతపురం బ్యాటింగ్ ఎంచుకుంది. 50 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 262 పరుగులు చేశారు.బ్యాటర్ డి.ఖాదర్ వలీ 77 బంతుల్లో 61 పరుగులు,కేహెచ్ వీరారెడ్డి 58 బంతుల్లో 50 పరుగులు,రోహిత్ రోషన్ 50 బంతుల్లో 43 పరుగులు చేశారు.బౌలర్లు ఎస్ఎండి అస్లాం 2 వికెట్లు,ఎస్.ఆదిల్ హూస్సేన్ 2 వికెట్లు,సేక్ ఆదిల్ 2 వికెట్లు తీశారు.కడప 34.3 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 140 పరుగులు చేశారు. బ్యాటర్ పి.అమానుల్లా ఖాన్ 53 బంతుల్లో 33 పరుగులు, ఎం.శ్రీనివాసులరెడ్డి 42 బంతుల్లో 24 పరుగులు,విజయ్ రామిరెడ్డి 13 బంతుల్లో 20 పరుగులు చేశారు.బౌలర్లు ఎంకె దత్తారెడ్డి 3 వికెట్లు,భార్గవ 3 వికెట్లు,లీలా సాయి 2 వికెట్లు తీశారు.అనంతపురం 122 పరుగుల తేడాతో విజయం సాధించి ట్రోఫిని కైవసం చేసుకుంది.అంపైర్లు టి.తిరుపతి రావు,కెఎం షణ్ముగుహం మరియు స్కోరర్ మహేంద్ర.ఏజీసీ గ్రౌండ్‌లో కర్నూలు వర్సెస్ చిత్తూర్ జట్ల మద్య మ్యాచ్ జరిగింది.టాస్ గెలచిన కర్నూలు జట్లు బ్యాటింగ్ ఎంచుకుంది.కర్నూలు 49 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 221 పరుగులు చేశారు.బ్యాటర్ సుశాంత్ రెడ్డి 59 బంతుల్లో 53 పరుగులు,మనోజ్ రాజ్ 82 బంతుల్లో 51 పరుగులు చేశారు. బౌలర్లు డేనియల్ దాస్ 3 వికెట్లు,అచ్యుతానంద 2 వికెట్లు రెడ్డిప్రకాష్ 2 వికెట్లు,యుగేష్ రెడ్డి 2 వికెట్లు తీశారు.చిత్తూరు 44 ఓవర్లలో 5 వికెట్లు కోల్పోయి 222 పరుగులు చేశారు.బ్యాటర్ సశాంక్ శ్రీవాత్సవ్ 90 బంతుల్లో 57 పరుగులు,వై.తేజారెడ్డి 28 బంతుల్లో 48 పరుగులు చేశారు.బౌలర్ ఖసిష్ 2 వికెట్లు తీశాడు.చిత్తూరు జట్టు 5 వికెట్ల తేడాతో విజయం సాధించింది.అంపైర్లు అబ్దుల్ రహిమాన్, ఆర్.చైతన్య,స్కోరర్ నరేంద్ర.ఏసీఏ సెలక్షన్ కమిటీ చైర్మన్ శ్రీహరి,సెలక్టర్ నాగిని కుమార్,జోన్ సెలక్టర్లు ఎం.శ్రీనివాస్,లీలా మోహన్‌రెడ్డి, వెంకటేష్,సెలక్టర్ శివ,విజయశేఖర్ మరియు ఏడిసిఏ సెక్రటరీ కె.మధు ఆచారి,మాజీ రంజీ ట్రోఫి ప్లేయర్ కెఎస్ షహబుద్ధీన్ మ్యాచ్‌లు తిలకించారు.

సమ్మర్ స్టోరేజ్ ట్యాంకును పరిశీలించిన ఎమ్మెల్యే కాలవ

స్టోరేజ్ ట్యాంకును పరిశీలిస్తున్న ఎమ్మెల్యే కాలవ

కణేకల్లు, జూన్ 19 ప్రభాతవార్త:

రాయదుర్గం నియోజకవర్గం ప్రజల దాహార్తి తీర్చే కణేకల్లు సమ్మ్ స్టోరేజ్ ట్యాంకును బుధవారం రాయదుర్గం నియోజకవర్గం ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు పరిశీలించారు. ఈ సందర్భంగా అధికారులతో ఎమ్మెల్యే కాలవ శ్రీనివాసులు మాట్లాడుతూ తుంగభద్ర డ్యాంలో ఇప్పుడిప్పుడే నీటి ప్రవాహం మొదలైందని తెలిపారు. డ్యాంలో 5.5టిఎంసి నీరు ఉందన్నారు. తుంగభద్ర ఎగువ కాలువకు నీళ్లు ప్రవాహం అందాలంటే 20టిఎంసిలు నీరు డ్యాంలో నిల్వ ఉండాలన్నారు. కాబట్టి నెల రోజులలోపే నీటి సరఫరా ఎస్ఎస్ ట్యాంకు వస్తుందని భావిస్తున్నామన్నారు. తగినంత నీరు తుంగభద్ర డ్యాంలో లేనందున ఎత్తిపోతల ద్వారా ఎస్ఎస్ నీటిని ఎంత త్వరగా నీరు అందించేలా అధికారులు కృషి చేయాలని సూచించారు. హెచ్ఎల్‌సి కాలువకు నీరు వచ్చిన వెంటనే సమ్మర్ స్టోరేజ్‌కు నీటిని విడుదల చేసేందుకు పంపులు, మోటార్లు సిద్దంగా ఉంచుకోవాలని అధికారులకు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో రాయదుర్గం తెదేపా నాయకులు పట్టణ కన్వీనర్ పసుపులేటి నాగరాజు, డి.హీరేహాళ్ కన్వీనర్ హనుమంతరెడ్డి, కడ్డిపూడి మాబూ, పూజారి శివ, బండి కపిల్, మైనార్టీ నాయకులు ఇనాయతుల్లా, కణేకల్లు కన్వీనర్ కలేకుర్తి లాలెప్ప, వేలూంరి మరియప్ప, బిటి రమేష్, ఈరప్ప, వెంకటేష్‌చౌదరి, టౌన్ ప్రెసిడెంట్ అనిల్‌కుమార్, మాల్యం ఎల్లప్ప, కురుబ తిప్పేస్వామి తదితరులు పాల్గొన్నారు.

అధికారులతో, నాయకులతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే కాలవ

రసవత్తరంగా సాగిన మిని సబ్ జూనియర్స్ ఛాంపియన్‌షిప్

- ముగిసిన 4వ సౌత్ జోన్ టెన్నిస్ బాల్ క్రికెట్ పోటీలు - అండర్ 14 బాలురు, బాలికల విభాగంలో విజేతలు

విజేతలకు బహుమతి అందజేసిన దృశ్యం

అనంతపురం, జూన్ 19 ప్రభాతవార్త బ్యూరో

అనంతపురం నగరంలోని నీలం సంజీవరెడ్డి స్టేడియం (పోలీసు శిక్షణ కళాశాల మైదానం)లో మూడు రోజులపాటు 4వ సౌత్‌జోన్ టెన్నిస్ బాల్ క్రికెట్‌పోటీలు నేటితో ముగిశాయి. అండర్ 14 బాలురు, బాలికల విభాగంలో జరిగిన మినీ సబ్ జూనియర్స్ ఛాంపియన్ షిప్ పోటీలు రసవత్తరంగా సాగాయి. ఈ పోటీలను తిలకించేందుకు అనంత నుంచి మాత్రమే కాకుండా వివిధ రాష్ట్రాలకు చెందిన వివిధ ఆసక్తిగల క్రీడాకారులు, క్రీడాభిమానులు భారీగా తరలివచ్చి క్రీడలను ఆసక్తిగా తిలకించారు. ఈ క్రీడా పోటీలలో ఆంధ్రప్రదేశ్ బాలికల జట్టు విశేష ప్రతిభ చూపి ప్రథమ స్థానంలో నిలిచింది. అదే విధంగా ద్వితీయ స్థానంలో తమిళనాడు, తృతీయ స్థానంలో కర్ణాటక జట్టు నిలిచాయి. ఇక బాలుర విభాగంలో విజేతల వివరాలు ఇలా ఉన్నాయి. బాలుర టెన్నిస్ బాల్ క్రికెట్ విభాగంలో మొదటి స్థానంలో తమిళనాడు జట్టు దక్కించుకుంది. ద్వితీయ స్థానాన్ని కర్ణాటక, తృతీయస్థానాన్ని పాండిచ్చేరి, కేరళ జట్లు సొంతం చేసుకున్నాయి. క్రీడల ముగింపు సమావేశానికి ప్రముఖులు హాజరై విజేతలకు బహుమతులు, జ్ఞాపికలు అందజేశారు. ఈ సమావేశంలో రాష్ట్ర టెన్నిస్ బాల్ క్రికెట్ ప్రధాన కార్యదర్శి రంభ ప్రసాద్, అనంతపురం జిల్లా టెన్నిస్ బాల్ క్రికెట్ కార్యదర్శి చందన్ అన్వర్ బాషా, వైస్ ప్రెసిడెంట్ మహేష్ పాల్గొని క్రీడాకారులను అభినందించారు. కాగా ఆంధ్రప్రదేశ్ బాలికల విభాగంలో పోటీలో పాల్గొని విజేతలుగా నిలిచి క్రీడాకారిణిలు జెస్సికా, శ్రీవిద్య, నవ్య, రజియాబి, జసికలకు వారు చూపిన ప్రతిభా పాటవాలకు ప్రత్యేక అభినందనలు దక్కాయి. వివిధ రాష్ట్రాలకు చెందిన క్రీడాకారులు అనంతో పాల్గొని క్రీడాభిమానులను అలరించడం, కార్యక్రమం విజయవంతం కావడం హారహనీయం అని నిర్వహకులు వ్యాఖ్యానించారు.

ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలు చేరుకోవచ్చు

- పాఠ్యపుస్తకాల పంపిణీలో ఎమ్మెల్యే కందికుంట

విద్యార్థులకు పాఠ్యపుస్తకాలు పంపిణీ చేస్తున్న ఎమ్మెల్యే

కదిరి, జూన్ 19 ప్రభాతవార్త

విద్యార్థిని, విద్యార్థులు ఇష్టపడి చదివితే ఉన్నత శిఖరాలకు చేరుకోవచ్చని కదిరి ఎమ్మెల్యే కందికుంట వెంకటప్రసాద్ పేర్కొన్నారు. బుధవారం పట్టణంలోని వేమన బాలుర ఉన్నత పాఠశాలలో పాఠ్యపుస్తకానలు విద్యార్థులకు ఎమ్మెల్యే చేతులు మీదుగా పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. ప్రభుత్వ పాఠశాలలో విద్యను అభ్యసించే విద్యార్థులకు పుస్తకాలు, ఏక రూప దుస్తులు, ప్రభుత్వం ఉచితంగా పంపిణీ చేస్తోందన్నారు. విద్యార్థులకు ఉపాధ్యాయులు ఉత్తమ బోధనను అందించి పాఠశాలలో మంచి ఫలితాలు వచ్చేందుకు కృషి చేయాలన్నారు. ప్రభుత్వం తరుపున విద్యార్థులకు అవసరమైన సౌకర్యాలు కల్పించడానికి తాము సిద్దంగా ఉన్నామన్నారు. తెలుగుదేశం ప్రభుత్వంలో విద్యకు పెద్ద పీట వేస్తుందని, ఏ ఒక్క విద్యార్థి కూడా చదువుకు దూరం కాకూడదన్నదే ప్రభుత్వ లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు డైమండ్ ఇర్ఫాన్ ప్రధానోపాధ్యాయులు, పాఠశాల సిబ్బంది పాల్గొన్నారు.

ఫాదర్ విన్సెంట్‌ఫెర్రర్‌కి జిల్లా రుణపడి ఉంటుంది

- ఎమ్మెల్యే దగ్గుపాటి

ఫాదర్ విన్సెంట్ ఫెర్రర్ విగ్రహానికి నివాళులు అర్పిస్తున్న దృశ్యం

అనంతపురం అర్బన్, జూన్ 19 ప్రభాతవార్త

పేద ప్రజల అభ్యున్నతి కోసం అను నిత్యం తపించిన ఫాదర్ ఫెర్రర్‌కి అనంతపురం జిల్లా రుణపడి ఉంటుందని, అనంతపురం అర్బన్ ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ అన్నారు. ఫాదర్ ఫెర్రర్ 15వ వర్ధంతి కార్యక్రమంలో ఆయన పాల్గొన్నారు. కలెక్టర్ కార్యాలయం వద్ద ఉన్న ఫెర్రర్ విగ్రహానికి దగ్గుపాటి ప్రసాద్‌తోపాటు ఇతర టిడిపి నాయకులు ఘనంగా నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పేద ప్రజల కోసం ఆయన చేసిన సేవలు చిరస్మరణీయమన్నారు. నిరుపేద ప్రజలకు సేవలు అందించే విధంగా ఆర్డిటి సంస్థను ఫాదర్ ఫెర్రర్ నెలకొల్పారన్నారు. పేదల విద్య, వైద్యం కోసం ఆయన ఎంతో శ్రమించారన్నారు. వారి వలన లబ్ధి పొందిన కుటుంబాలు ఆర్థికంగా స్థిర పడ్డాయన్నారు. ఫాదర్ ఫెర్రర్ భౌతికంగా లేకపోయినా, ఆ సేవలు కొనసాగుతున్నా ఆయన కుటుంబ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి బుగ్గయ్య చౌదరి, పార్లమెంట్ మీడియా కోఆర్డినేటర్ కూచి హరి, తెలుగుయువత నాయకుడు లింగారెడ్డి, టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు పోతుల లక్ష్మినరసింహులు, తెలుగు దేశం పార్టీ నాయకులు నెట్టెం బాలకృష్ణ, వెంకటేశ్వరరెడ్డి, చేపల హరి, గూడిపూటి సురేష్‌చౌదరి, ఓంకార్‌రెడ్డి పాల్గొన్నారు.

మంత్రి సవితమ్మని కలసిన అజ్మతుల్లా,దేరకొండ ఉమా

గోరంట్ల జూన్ 19 ప్రభాతవార్త

బిసి సంక్షేమ శాఖ మరియు చేనేతా శాఖా మంత్రి సవితమ్మని మరియు వారి భర్త వెంటేశ్వరరావుని మర్యాద పూర్వకంగా పార్లమెంట్ మైనారిటీ కార్యదర్శి గోరంట్ల మాజి కో ఆప్షన్ సభ్యులు షేక్ అజ్మతుల్లా మరియు రాష్ట్ర ఎస్టీ ఎరుకుల కమ్యూనిటీ ఆర్గనైజింగ్ సెక్రటరి దేవరకొండ ఉమాశంకర్‌లు కలసి పూల బొకేలు అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.వారు మాట్లాడుతూ టిడిపి అధినేత నారా చంద్రబాబు నాయుడు ముఖ్యమంత్రి కావడం మరియు చంద్రబాబు మంత్రి వర్గంలో పెనుకొండ శాసనసభ్యులు ఎస్ సవితమ్మకు బిసి సంక్షేమ శాఖ మరియు చేనేత ఔళి శాఖలు కేటాయించడం శుభపరిణామం అన్నారు.పెనుకొండ నియోజకవర్గంలో పేదలకు ఉచితంగా అన్నం పెడుతూ అన్నపూర్ణేశ్వరిగా పెరుపొందారని టిడిపి నాయకులకు అండగా ఉంటూ సహాయ సహకారాలు అందజేస్తున్నారని.మంత్రిగా భాద్యతలు చేపట్టడం పట్ల శుభాకాంక్షలు తెలిపారు.

మంత్రి సవితమ్మకు శుభాకాంక్షలు తెలుపుతున్న టిడిపి నాయకులు.

నూతన మంత్రికి శుభాకాంక్షలు తెలిపిన అధ్యాపకుల సంఘం

అనంతపురం న్యూటౌన్, జూన్ 19 ప్రభాతవార్త

ఉమ్మడి అనంతపురం జిల్లా ప్రభుత్వ కళాశాల అధ్యాపకుల సంఘం నూతనంగా ప్రమాణ స్వీకారం చేసిన మానవ వనరుల అభివృద్ధి శాఖా మంత్రి నారా లోకేష్‌ని మర్యాద పూర్వకంగా కలిసి శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ సందర్భంగా ప్రభుత్వ కళాశాలలో త్వరితగతిన ప్రవేశాలు చేపట్టాలని విన్నవించారు. ఈ కార్యక్రమంలో ఉమ్మడి అనంతపురం జిల్లా అధ్యక్షులు డాక్టర్ జయప్ప కురుబ, కార్యదర్శి డా.శ్రీధర్ కోనంకి, రాష్ట్రీయ సైక్లిక్ మహాసంగ్, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గంగినేని రంగనాథం, కళాశాలల అధ్యాపకుల సంఘ రాష్ట్ర అర్థిక కార్యదర్శి డా.గుత్తా రాజశేఖర్ పాల్గొన్నారు.

మంత్రికి శుభాకాంక్షలు తెలియజేస్తున్న దృశ్యం